



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం 24, మే, 2025




## ఆశ పడాలే గానీ....
# అత్యాశ పడకూడదు...



- అశ్వాపురం రేంజ్‌లో 25 హెక్టర్ల ప్లాంటేషన్ నరికేసిన అక్రమార్కులు
- ప్రభుత్వానికి సుమారు కోటి రూపాయల నష్టం
- ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూములున్నా.. అడవిని వదలడంలేదు
- ఘటన స్థలానికి అటవీ, పోలీస్, రెవెన్యూ అధికారులు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన అటవీశాఖ అధికారులు

అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) - ఆశ ఉండాలే కానీ అత్యాశ ఉండకూడదు...ఆ సందర్భంలో తామేమీ చేస్తున్నామో తమ అంతరాత్మకు కూడా తెలియదు...తమకు ఉన్న దాంట్లో సంతృప్తి చెందని వాడు... ప్రపంచం మొత్తం తనకే కావాలని తహతహలాడుతుంటారు. అలాంటిదే ఇక్కడ జరిగింది. గత ప్రభుత్వ హయాంలో గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ భూములను కేటాయించినా...అత్యాశకు పోయి అడవిని సైతం తమ సొంత ప్రాపర్టీలా తమ సొంత అవసరాలకు వాడుకుంటున్నారు. అందులో భాగంగానే అక్రమార్కులు అశ్వాపురం రేంజ్‌లో 25 హెక్టర్ల ప్లాంటేషన్ నరికేశారు. ఫలితంగా ప్రభుత్వానికి సుమారు కోటి రూపాయల నష్టం వాటిల్లుతుందని అటవి అధికారుల అంచనా. శుక్రవారం అశ్వాపురం రేంజ్ పరిధిలో తుమ్మల చెరువు, కృష్ణ సాగర్ బీట్ పరిధిలో తుమ్మల చెరువు పంచాయతీ కురువపల్లి కొత్తూరు గ్రామానికి చెందిన గిరిజనులు ప్లాంటేషన్ అక్రమంగా నరికి స్వాధీనం చేసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న అశ్వాపురం రేంజ్ ఆఫీసర్ రమేష్ , బయ్యారం, మణుగూరు రేంజ్ సిబ్బందితో అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.

2లో





- ప్రజలను ఒప్పించి అభివృద్ధి పనులను పూర్తి చేయాలి
- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 2వ డివిజన్ పాండురంగాపురంలో స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

## నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం
# మనందరి బాధ్యత...

7లో

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

# తవ్వేస్తాం.. దోచేస్తాం.

- అక్రమ ఇసుక రవాణాను ఆపేది ఎవరు...
- అధికారులు ఎన్నిసార్లు పట్టుకున్న, ఆగని ఇసుక మాఫియా ....
- అక్రమ మార్గంలో ఆంధ్రా నుంచి నియోజకవర్గంలోకి విచ్చలవిడిగా అక్రమ రవాణా..
- ఇసుక పై ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండి కొడుతూ బోర్డర్ టాక్స్ లు సైతం కట్టకుండా ప్రవేశిస్తున్నా వాహనాలు...

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ : సత్తుపల్లి నియోజకవర్గంలోని మండలాలకు ఆంధ్ర నుంచే అధికంగా ఇసుక విచ్చలవిడిగా అక్రమ రవాణా జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే కానీ దీనిని ఎన్ని విధాలుగా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న అధికారుల ప్రయత్నం విఫలం అవుతూనే ఉంది. జరిమానా కట్టి మరలా ఇసుక అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు . తాజాగా బుధవారం పెనుబల్లి మండలంలోని లంకాసాగర్ లో ఆంధ్రా నుంచి వచ్చిన రెండు ఇసుక లారీలను స్వాధీనం చేసుకున్నారు. రెండు రోజుల క్రితం వేంసూరు, సత్తుపల్లి లో పోలీసులు ఇసుక లారీల ను పట్టుకున్న విషయం తెలిసినదే.

2లో



## యుద్ధప్రాతిపదికన పాలేరు
# సాగర్ యూటీ పనులు

- ఎట్టి పరిస్థితుల్లోనూ జూలై 10లోగా నీటిని విడుదల చేయాల్సిందే
- పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ... రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

7లో



# ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగానికి మూల స్తంభాలు...

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

2లో

# ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవకతవకలు లేకుండా చూడాలి

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కనగాల అనంత రాములు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)** - పాల్వంచలో ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులు అవకతవకులు జరుగుతున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కనగాల అనంత రాములు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఇన్కమ్ టాక్స్ హెూల్డర్ లకు, భూములు ఉన్నవారికి కొందరు ఇందిరమ్మ కమిటీలోని సభ్యులే ఇండ్లను కేటాయించడం, అందుకుగాను డబ్బులు అడగడం, తెలుగుదేశం పార్టీ తరఫున తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఇలాంటి అవుతవుకులకు పాల్పడిన వారిని కచ్చితంగా ఆధారాలు చూపించి అరెస్ట్ చేయించి జైలుకు పంపాలని కోరారు.మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ళను మున్సిపల్ కమిషనర్ నోటీస్ బోర్డ్ లో పేర్లను వార్డు వైస్ గా పెట్టడం వలన నిజమైన లబ్ధిదారులకు ఎవరు అభ్యంతరం పెట్టరన్నారు.అనరులైన లబ్ధిదారుల పేర్లు ఉన్నాయెడల ఫిర్యాదు చేసిన వెంటనే వారిని తొలగించి ఆస్థానంలో నిజమైన లబ్ధిదారులకు కేటాయించి ప్రభుత్వం పెట్టిన ఈ మంచి పథకాన్ని నిజమైన పేదవారికి ఇండ్లు లేని పేదవారికి అందేలా చూడాలని తెలుగుదేశం పార్టీ తరఫున డిమాండ్ చేసారు.అలాగే పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో కోట్లాది రూపాయలు గతంలో చేసిన పనులు నాణ్యత లేనందున నేలల రోజుల్లోనే ఆ పనులన్నీ నిరుపియోగమై పట్టణవాసులకు ప్రభుత్వ నిధులు నాశనం అయిపోతున్నాయన్నారు. కావున 30 శాతం తక్కువ రేట్లకు కోడ్ చేసిన కాంట్రాక్టర్లను నాణ్యమైన పనులను చేయించే విధంగా చేయించిన పనులను క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది క్వాలిటీ గా ఉండే వాళ్లని పనులను పరీక్షించిన తర్వాతనే వారికి బిల్లులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ జరపన సీతారాం బాబు, మరొక సొసైటీ డైరెక్టర్ సుధాకర్, బత్తిన దుర్గారావు గౌడ్, రేగళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# క్షయ బాధితులకు ఉచితంగా మందులు పంపిణీ





**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**- మండలపరిధి లోని సులానగర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గ్రాన్యూల్ అనే స్వచ్ఛంద సంస్థ వారు, అక్షయపాత్ర కార్యక్రమం ద్వారా పంపించిన న్యూట్రిషనల్ కిట్లను స్థానిక వైద్యాధికారి. కంచర్ల .వెంకటేష్ 40 మందికి సంబంధించి ,క్షయ వ్యాధి కి మందులు వాడుతున్న రోగులకు పంపిణీ చేయడం జరిగిందని శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం అనగా మాంసాహారం,చికెన్ చేపలు ,గుడ్లు, పన్నీరు, పాలు, పాల పదార్థాలు చిక్కుడు జాతి ఉత్పత్తులు డ్రై ఫ్రూట్స్ మొదలగునవి అధికంగా తీసుకోవడం వల్ల క్షయ వ్యాధి, ద్వారా క్షీణించిన ఊపిరితిత్తుల కణజాలం త్వరగా అభివృద్ధి చెంది ,వ్యాధిగ్రస్తుడు చాలా త్వరగా కోలుకుంటాడని వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ జిల్లా కావడం వల్ల పేదరికం ఎక్కువ కాబట్టి, ఈ సమస్యను గుర్తించిన గ్రాన్యూల్ స్వచ్ఛంద సంస్థ వారు పెద్ద మనసుతో , క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషనల్ కిట్లు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని, వీరిలాగే సమాజంలోని పారిశ్రామికవేత్తలు, ధనవంతులు స్వచ్ఛంద సంస్థలు కూడా క్షయ వ్యాధిగ్రస్తులకు తమ వంతు సహాయంగా మంచి పోషకాహారం ,స్వచ్ఛందంగా అందజేసి క్షయ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకోవడానికి సహకరించాలని కోరారు.ఒక్కొక్క కిట్టులో మూడు కేజీల బియ్యం, రెండు కేజీల కందిపప్పు, ఒక కేజీ పల్లీలు, 1/2 కేజీ నూనె ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు డివిజన్ క్షయ యూనిట్ అధికారి శంకర్, సూపర్వైజర్ నాగు బండి వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు రైతులకు సబ్సిడీ విత్తనాలు పంపిణీ

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**- రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన సబ్సిడీ విత్తనాలను పిఏసిఎస్ బేతంపూడి సంఘం ఆధ్వర్యంలో రైతులకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య పంపిణీ చేస్తారని శుక్రవారం సొసైటీ సిబ్బంది తెలిపారు. బేతంపూడి సంఘం ద్వారా రైతులకు పంపిణీ చేయుటకు సంఘ ఆవరణములో శనివారం ఉదయం 11.00 గంటలకు కార్యక్రమం జరుగునని తెలిపారు. మండల పరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంఘ పాలకవర్గ సభ్యులు, సంఘ సభ్యులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, అధికారులుఈ కార్యక్రమంను విజయవంతం చేయవలసినదిగా కోరారు.

# ఆశ పడాలే గానీ... అత్యాశ పడకూడదు...

మొదటి పేజీ తరువాయి

ఆ ప్రాంతంలో గిరిజనులు గొడ్డళ్లు,కోటకత్తులతో,చెట్లను నరుకుతున్న దృశ్యాన్ని చూసి స్థానిక పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇచ్చారు. అనంతరం మండలం మెజిస్ట్రేట్ తహసీల్దార్‌కి సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని వారిని పిలిపించి వివరాలు తెలుసుకున్నారు. ఆ వివరాలు ప్రకారం... అశ్వాపురం రేంజ్ పరిధిలో తుమ్మల చెరువు, కృష్ణ సాగర్ వీటి పరిధిలో తుమ్మల చెరువు 12 హెక్టార్ల, కృష్ణ సాగర్ 13 హెక్టార్ల ప్లాంటేషన్ 2020-21లో అటవీశాఖ నిధులతో సుమారు కోటి రూపాయలు వెచ్చించి ప్లాంటేషన్ ఏర్పాటు చేశారు. ఈ ప్లాంటేషన్లో, ఉసిరి, నేరేడు, అల్లనేరేడు,నార వేప, వేప, ముద్ది, వివిధ రకాల మొక్కల పెంపకంతో ప్లానిటేషన్ ను ఏర్పాటు చేశారు.

### నరికిన ప్లాంటేషన్‌ను కాపాడిన ఫారెస్ట్ సిబ్బంది

70 ఎకరాల్లో పూర్తిగా నరికివేతకు గురైన ప్లాంటేషన్ను గత మూడేళ్ల నుంచి అటవీశాఖ ఆ ప్రాంతాన్ని ఎప్పటికప్పుడు వస్తుంది. నరికిన చెట్ల మొదలు తిరిగి ఏపుగా ఎదగడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన అడవి ప్రాంతంగా తయారైంది. దాని ఆసరాగా చేసుకుని శుక్రవారం తుమ్మల చెరువు పంచాయతీ పరిధిలో గిరిజనులు దానిని ఆక్రమించేందుకు ప్రయత్నించారు.

### ప్రభుత్వానికి కోటి రూపాయలు నష్టం

పర్యావరణ పరిరక్షణ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు మంజూరు చేయించి అడవిని కాపాడాలని, ప్రత్యేక నిధులు వెచ్చించి ఈ ప్రాంతాన్ని సుమారు కోటి రూపాయల నిధులతో అటవీశాఖ అధికారులు సిబ్బంది అహర్నిశలు కష్టపడి ప్లాంటింగ్ నిర్మిస్తే అక్రమార్కులు దీనిని స్వాధీనం చేసుకోవడం పై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### అక్రమార్కులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో.?..

అటవీ సంపదను ధ్వంసం చేసిన అక్రమార్కులపై సంబంధిత వ్యక్తులపై ఫారెస్ట్, పోలీస్, రెవెన్యూ సిబ్బంది కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వం లక్ష రూపాయలు నిధులు వెచ్చించి అడవులను పెంచాలని, అటవీ సంపదను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వ ఉన్నతాధికారులపై ఉన్నప్పటికీ, అటవీ ప్రాంతాన్ని అక్రమంగా స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న సంబంధిత వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని పర్యావరణ ప్రేమికులు వేచి చూస్తున్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్, రాజారావు, ఎస్సై మధు ప్రసాద్, బయ్యారం రేంజ్ ఆఫీసర్, ఎంపీడీవో , రెవెన్యూ పోలీస్ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తవ్వేస్తాం .. దోచేస్తాం.







మొదటి పేజీ తరువాయి

ఆంధ్రలోని ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల కు చెందిన ఇసుక వ్యాపారులు, సత్తుపల్లి , వేంసూరు, పెనుబల్లి , కల్లూరు మండలాలో కొందరు ఏజెంట్లను నియమించుకొని ఇసుక అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారనే బహిరంగ గా నే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆంధ్ర నుంచి ఇసుక అక్రమంగా సత్తు పల్లి నియోజకవర్గంలోని పలు మండలాల్లో జరుగుతున్న అక్రమ వ్యాపారం పై వివిధ పత్రికలలో వరుస కథనాలు ప్రచురించిన విషయం తెలిసిందే దీనిపై జిల్లా అధికారులు, రాష్ట్ర స్థాయిలో కొందరు ఉన్నతాధికారుల ఇసుక అక్రమ రవాణా, వ్యాపారంపై స్థానిక అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. దీంతో ఇటీవల ఇసుక అక్రమ రవాణాపై నిఘా పెరిగింది. అయినప్పటికీ ఇసుకను అధికారుల కన్నుగప్పి పలు రహదారుల్లో సత్తుపల్లి నియోజకవర్గానికి తరలిస్తూనే ఉన్నారు. గత కొంత కాలం గా ఆంధ్ర లోని కొవ్వూరు మండలం దొండపూడి ఇసుక రేవు నుంచి విజయవాడ ప్రాంతం నుంచి ఇసుకను ఈ ప్రాంతానికి గత కొంత కాలంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్నరు. అక్రమ రవాణా కొంత కాలంగా యథేచ్చగా జరుగుతోందనేది స్పష్టమవుతోంది.

ఇసుక లారీ పట్టుబడిన సందర్భంలో సదరు లారీ యజమానులు గుడి నిర్మాణానికి లేదా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు అంటూ అధికారులకు సాకులు చెబుతూ మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇటీవల సత్తుపల్లికి చెందిన ఒక లారీ యజమాని ఆంధ్రా నుంచి ఇసుక అక్రమం గా సత్తుపల్లికి తరలించగా, గుడి నిర్మాణం కోసం అంటూ అధికారులకు చెప్పి, పలుకుబడి కలిగిన వ్యక్తులతో పైరవీలు చేయించినట్లు ప్రచారం జరిగింది.

### అంతా మా ఇష్టం .... అన్ని మండలాల్లో మావారే...

ఆంధ్రా నుంచి సరిహద్దున ఉన్న సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు, పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాలకు ఇసుక అక్రమంగా రవాణా జరుగుతోందని ఆరోపణలున్నాయి. ఆంధ్ర లోని లారీ, టిప్పర్ యజమానులు ఈ ప్రాంతంలోని మండలాల్లో ఏజంట్లను నియమించుకొని ఇసుక అక్రమ వ్యాపారం సాగిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. స్థానికంగా పలుకుబడి కలిగి ఉన్న వారు ఆర్థిక లావాదేవీలు చేయగలిగిన వారిని ఏజంట్లుగా ఏర్పాటు చేసుకుంటున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే పెనుబల్లి మండలంలో పట్టుబడిన రెండు ఇసుక లారీలకు సంబంధించి ఈ మండలానికి చెందిన వారి పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. ఒక పక్క అధి కారులు దాడులు చేస్తున్నా కూడా అక్రమార్కులు కూడా తగ్గేదేలే అంటు ఇసుక రవాణా చేస్తూనే ఉన్నారు.

# ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగానికి మూల స్తంభాలు





### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)**- ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగానికి మూల స్తంబాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ప్రధానోపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం అయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు సాధించలేని కార్యం ఏది ఉండదని, పాఠశాలలో సమాజ భాగస్వామ్యం పెంచుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో తమ పాత్ర పోషించాలని కోరారు.

అంతకుముందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత పాల్వంచలో జరుగుతున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించి మనుషుల నివాసానికి అనుకూలమైన ఈ భూగ్రహాన్ని రక్షించడంలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని జీవశాస్త్రం చదవటం అంటే కేవలం డాక్టర్ గా స్థిరపడటం అనే ఒక అపోహ నుండి బయటపడి ఎన్నో వినూత్నమైన కోర్సులను అధ్యయనం చేస్తూ మానవాళికి అవసరమైన సహజ సిద్ధమైన ఆహార పదార్థాలను మొక్కల ద్వారా అందించడం ఒక ప్రధాన బాధ్యతగా తీసుకోవాలని కోరారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో వినియోగించి విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, జీవశాస్త్ర శిక్షణా కేంద్ర ఇంచార్జ్ ఏ. పద్మలత, రాష్ట్ర పరిశీలకులు శ్రీహరి, రిసోర్స్ పర్సన్లు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈ నెల 31న చలో హైద్రాబాద్

### టీజేఎఫ్ రజతోత్సవ ఉత్సవాలను విజయవంతం చేద్దాం

### జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్

### పాల్వంచ ప్రెస్ క్లబ్ లో రజతోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ ఉత్సవాలను విజయ వంతం చేయాలని భద్రాద్రి కొత్త గూడెం జిల్లా టీయుడబ్ల్యూజే (టీజేఎఫ్) భద్రాద్రీ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ నెల 31వ తేదీన హైదరాబాద్‌లోని జల విహార్‌లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ సారథ్యంలో జరిగే రజతోత్సవ ఉత్సవాలకు జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో రజతోత్సవ ఉత్సవాల వాల్ పోస్టర్లను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు చంద్ర నరసింహారావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ముందున్న యూని యన్ సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో టెంజూ జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, ప్రధాన కార్యదర్శి ఎండీ షఫీ, సహాయ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, సాక్షి జిల్లా బ్యూరో కృష్ణ గోవింద్, జిల్లా నాయకులు తోట శ్రీనివాసరావు, వై శ్రీనివా సరావు,పి వెంకటనారాయణ,వేముల కొండలరావు, తోట రామకృష్ణ, పాల్వంచ జర్నలిస్టులు ఎంఏ రజాక్, అల్లాడ రమేష్, మస్నా శ్రీను, ప్రెస్‌క్లబ్ సహాయ కార్యదర్శి దారా శ్రీనివాస్, కొప్పుల రవీందర్, రచ్చ ఉప్పల్, పోటు పుల్లారావు, కటుకూరి మహేష్, మిలాప్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి ర్యాంకర్‌ని అభినందించిన మంత్రి పొంగులేటి



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)–** ఏప్రిల్ నెలలో వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో కొత్తగూడెం కృష్ణవేణి కళాశాలకు చెందిన విద్యార్థిని కె.హాసిని 1000 కిగాను 996 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా నిలిచింది. ఈ క్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుక్రవారం ర్యాంకర్ ని అభినందిస్తూ ఉజ్వల భవిష్యత్తును కలిగి ఉండాలని, జీవితంలో పై స్థాయిలో ఉండేటట్టు కృషిచేసి తల్లితండ్రుల ఆశయాలకు అనుగుణంగా మలుచుకోవాలని సూచించారు. విద్యార్థిని తీర్చిదిద్దిన అధ్యాపకులకు,యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మాచవరపుకోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ పాల్గొ న్నారు.

## అంగన్వాడి కేంద్రంలో "వాష్ రూమ్" లేదు...



**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని బాబు క్యాంపు గ్రామ పంచాయతీ పరిధిలో గల అంగనవాడి కేంద్రంలో వాష్ రూమ్ లేక అంగన్వాడీ టీచర్లు, చిన్నపిల్లలు, గర్భిణి స్త్రీలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికుడు బాబ్జి ఆరోపించాడు. ఈ విషయమై ఎన్నిసార్లు పై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని తెలిపాడు. అలాగే అంగన్వాడి కేంద్రం చుట్టూ పిచ్చి మొక్కల పొదలతో ఆవరించి ఉందని ఏ విష కీటకాలు చేరి, అంగన్వాడి కేంద్రానికి వచ్చే వారికి ప్రమాదం పొంచి ఉందని ముఖ్యంగా చిన్నపిల్లలను తమ తల్లిదండ్రులు కేంద్రానికి పంపించాలంటే వాష్ రూమ్ లేక, కేంద్రం చుట్టు పరిసర ప్రాంతం పిచ్చి మొక్కల పొదలనుంచి ఏ ప్రమాదం పొంచి ఉందోనని భయపడుచున్నారు. కావున అధికారులు స్పందించి అంగన్వాడి కేంద్రానికి వాష్రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు, రానున్న వర్షాకాలం దృశ్య అంగన్వాడి కేంద్రం పరిసర ప్రాంతంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కల పొదలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆపరేషన్ కగార్, సింధూర్‌లో దాగి ఉన్న అసలు నిజాలు బహిర్గతం చేయాలి

### ప్రశ్నించిన సిపిఐ (ఎం-ఎల్)

### న్యూడెమోక్రసీ సదస్సు






**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)–** ఆపరేషన్ కగార్, సింధూర్‌లో దాగి ఉన్న అసలు నిజాలను బహిర్గతం చేయాలని సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు. సిపిఐ(ఎం–ఎల్)న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం ఇల్లందులోని పెన్షనర్ల భవన్లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. పహాల్గమ్ ప్రధానంగా పర్యాటకుల ప్రాంతమని, ఇక్కడికి అనేకమంది ప్రజలు విహార యాత్రలకు వస్తూ ఉంటారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం భద్రతా బలగాల లోపాల వలన పహల్గం దాడి జరిగిందని ఆయన అన్నారు. ఈ పహల్గం దాడిని ఉగ్రవాద చర్యల్ని ఖండిస్తూనే 370 ఆర్టికల్ తర్వాత ఎలాంటి యుద్ధాలు ఉగ్రవాద చర్యలు ఉండవని ప్రకటించిన నరేంద్ర మోడీ ఈ పెహల్గాం దాడి ఎలా జరిగిందో చెప్పాలని ఆయన అన్నారు. 163 దేశాల సభ్యత్వం కలిగిన యుఎన్ఓలో చర్చించకుండా భారత పార్లమెంటులో చర్చించకుండా ప్రతిపక్షాలతో చర్చించకుండా యుద్ధానికి వెళ్లి వెనక్కి రావడంలో అంతర్యేమిటో నరేంద్ర మోడీ తెలపాలని వారన్నారు. అకస్మాత్తుగా మే 7న యుద్ధాన్ని ప్రకటించి మే 10న అకస్మాత్తుగా యుద్ధాన్ని విరమించడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటో తెలియజేయాలని వారు డిమాండ్ చేశారు. నేడు మన దేశంలో ఉన్నటువంటి పౌరులని ఈ దేశ హక్కుల కోసం ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న ఆదివాసీలను, నక్సలైట్లను ఎలా హతమారుస్తున్నారని ఆయన ప్రశ్నించారు. చర్చలకు వస్తామని చెప్పిన మావోయిస్టుతో ఎందుకు శాంతి చర్చలు జరపడం లేదన్నారు. ఆదివాసీల ఖనిజ సంపదను దోచుకుపోవడం కోసం ఆదివాసులను అంతమొందించడం కోసం జరిగే యుద్ధమే అని వారన్నారు. ఈ యుద్ధాలు ఎన్కౌంటర్లు అన్నీ కూడా ఆదాని,అంబానీ కార్పొరేట్ శక్తుల కోసమేనని ఆయన గుర్తు చేశారు. ఈ దాడుల ప్రారంభం జరిగిన తీరు కాల్పుల విరమణ ఒప్పందం వీటిలో సామ్రాజ్యవాద శక్తుల పాత్ర విదేశీ శక్తుల పాత్ర ప్రజలు తెలుసుకోవాలని హత్యలపై ఆపరేషన్ పేరుతో జరుగుతున్న హత్యలపై అన్ని వాస్తవాలను బహిర్గతం చేయాలని సిపిఐ (ఎం–ఎల్)న్యూడెమోక్రసీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కే. సారంగపాణి,ఏఐటిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సూర్ణపాక నాగేశ్వరరావు,జిల్లా కన్వీనర్ మోకాళ్ల రమేష్,సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పొడుగు నరసింహారావు,తోడేటి నాగేశ్వరరావు, కల్తీ వెంకటేశ్వర్లు,ఎట్టి నర్సింహారావు,పూణెం రంగయ్య,బట్టు ప్రసాదు, హార్జ్య,యాసారపు వెంకన్న,మాజీ సర్పంచులు మోకాళ్ళ కృష్ణ,వాంకుడోత్ శ్రీను,అరుణోదయ జిల్లా కార్యదర్శి ఎనగంటి చిరంజీవి,పి వై ఎల్ రాష్ట్ర నాయకులు మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 31న టీజేఎఫ్ రజతోత్సవ ఉత్సవాలు



**బూర్గంపాడు,సూర్య (మేజర్‌న్యూస్)–** తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ సారథ్యంలో ఉద్భవించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం (టీజేఎఫ్) 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈనెల 30వ తేదీన హైదరాబాద్‌లో ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ పేర్కొన్నారు. సన్నాహక సమావేశంలో భాగంగా శుక్రవారం బూర్గంపాడులో రజతోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు కల్లోజి శ్రీనివాస్, ఎస్.కె షఫీ, టెంజు జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ చంద్ర నరసింహారావు, జిల్లా సహాయ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తోట శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ ఘనీ, మహిళా జర్నలిస్ట్ మేకల జ్యోతి, దాసు, పండుగ రాములు, రాజు షౌకత్‌ఆళి,శ్రీను,పుల్లారావు, రవీందర్ రెడ్డి, సూర్యనారాయణ, చిప్ప రాజు, మాగంటి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, తదితరలు పాల్గొన్నారు.

## ఓసి పూసపల్లి సమస్యలను పరిష్కరించాలి

### ఎమ్మెల్యే కోరంకు వినతిపత్రం అందజేసిన ప్రజలు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందులో మండలంలోని పూసపల్లి గ్రామంలో సింగరేణి యాజమాన్యం నూతనంగా ప్రారంభించే ఓపెన్ కాస్ట్ (ఓసి) వల్ల పూసపల్లి ప్రజలకు అనేక ఇబ్బందులు, కష్టాలు ఎదురు కాబోతున్నాయని వీటిని పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం పూసపల్లి గ్రామాన్ని పర్యటించిన ఎమ్మెల్యే కోరం కనకయ్యకు అక్కడి నిర్వాసితులు ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఓసి నుండి వచ్చే నీటిని పాత పూసపల్లి జిల్లేడు వాగు, పాలకొండయ్యచెరువు, కూర మల్లయ్య చెరువుకు పైపుల ద్వారా అనుసంధానం చేయాలని దీని ద్వారా అక్కడి ప్రజలు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తారని తెలిపారు. నిరుద్యోగ యువతకు సింగరేణి ఓసీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఇల్లందు సీనియర్ న్యాయవాది సువర్ణపాక సత్యనారాయణ పూసపల్లి ప్రజలు పడుతున్న ఇబ్బందులను నివారించాలని కోరుతూ సమస్యలను వివరించారు. 100 కుటుంబాలు 400 మంది ప్రజలు జీవిస్తున్న ఈ పూసపల్లిలో తీసే ఓసి వల్ల భూగర్భ జలాలు ఇంకిపోయి పంటలు పండక కూలీ పనులు దొరక్క ఇక్కడి ప్రజల జీవనం అష్ట కష్టాల పాలు కాబోతున్నారని, ఓసి వల్ల పర్యావరణ సమస్య వల్ల అనారోగ్య సమస్య కూడా వస్తుందన్నారు. ఓసి నీటిని పైపుల ద్వారా పూసపల్లి చెరువుకు తరలిస్తే వ్యవసాయం చేసుకుంటూ ఇక్కడ ప్రజలు జీవించే అవకాశం ఉందన్నారు. నిరుద్యోగ యువకులకు ఔట్సోర్సింగ్ ద్వారా ఉద్యోగం కల్పించాలని ఉద్యోగం కల్పించి యువతకు జీవన భృతి కి సహకరించాలని కోరారు. ఓసి పర్యావరణ కాలుష్యం వలన అనారోగ్యం బారిన పడిన పూసపల్లి గ్రామ ప్రజలకు సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ఉచిత చికిత్స కొరకు హెల్త్ కార్డులను అందజేయాలని ఆయన ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వివరించారు.

## రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో నూతన తహాశీల్దార్ ఘన సన్మానం



**అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వాపురం తహశీల్దారుగా నూతన బాధ్యతలు చేపట్టిన రాజారావుని రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కొడాలి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల రేషన్ డీలర్లు పి వెంకటేశ్వర్లు,బి వినయ్, టి రజిత, కృష్ణవేణి, భవాని, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో కన్నుల పండుగగా హనుమాన్ జయంతి శోభాయాత్ర



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)–** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఇల్లందు పట్టణంలో గురువారం రాత్రి నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ శోభాయాత్రలో హనుమాన్ దీక్షాపరులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ శోభాయాత్రను ఆహ్లాదకరంగా మార్చేందుకు భక్తులు పూల వర్షం కురిపించారు. పూలతో శోభాయాత్రకు స్వాగతం పలికే కార్యక్రమం అద్భుతంగా ఆకట్టుకుంది. చిన్నా,పెద్దా అనే తేడా లేకుండా భక్తులు పాల్గొని తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. పట్టణ పురవీధులన్నీ జై హనుమాన్ నినాదాలతో మార్మోగి పోగా, హనుమాన్ జయంతి వేడుకలు ఇల్లందులో మరుపురాని సంఘటనగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో రహదారి ఇరువైపులా పూలు చల్లుకుంటూ బాటసారులకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. మజ్జిగ ప్యాకెట్లను ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్వపల్లి రాధాకృష్ణ, దివ్వెల రమేష్, చందా చక్రధర్, పల్లెర్ల చంద్రశేఖర్, యెలుగూరి మధుబాబు, యెలుగూరి నాగేష్ కుమార్, వ్యామసాని జనార్దన్ రావు, యెలుగూరి మల్లికార్జున్, సైఫా రాజశేఖర్, పుల్లూరు సతీష్ కుమార్, కుమ్మరి కుంట్ల నారాయణ, గందె సురేష్, రామిడి శంకర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు నరేంద్రులు అను, వాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవికిరణ్, కటకం సత్యందర్, నాగరాజు, తాటిపల్లి సుబ్బారావు, దివ్వెల నాగేశ్వరరావు, గౌరిశెట్టి నగేష్, నరేందర్ తదితరులు పాల్గొని విశేష సహకారం అందించారు.

# కొండరెడ్ల గిరిజనుల కుటుంబాలకు సొంతిల్లు నిర్మించాలి

**పీఎం జన్మన్ పథకం ద్వారా నివాస గృహాల నిర్మాణం**

**ఎంపీడీవోలు ప్రతిపాదనలు తయారు చేయండి**

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్**



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)–** ఐటీడీఏ పరిధిలోని మారుమూల దట్టమైన అటవీ ప్రాంతంలో నివసిస్తున్న కొండరెడ్ల గిరిజనుల కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చడానికి పీఎం జన్మన్ పథకం కింద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడానికి సంబంధిత ఎంపీడీవోలు ప్రతిపాదనలు తయారుచేసి సమర్పించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో దమ్మపేట అశ్వరావుపేట మండలాలలోని ఎంపీడీవోలు, కొండరెడ్ల గ్రామాలకు సంబంధించిన పంచాయతీ సెక్రెటరీలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారికి పలు సూచనలు ఇస్తూ బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటూ కొండ కోనల్లో నివసించే కొండ రెడ్ల గిరిజన కుటుంబాలకు పీఎం జన్మన్ పథకం ద్వారా నివాస గృహాల నిర్మాణం చేపట్టడానికి ప్రతిపాదనలు కోరినందున సంబంధిత ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు అశ్వరావుపేట మండలంలో ఏడు కొండ రెడ్ల గిరిజన గ్రామాల హేబిటేషన్లు మరియు దమ్మపేట మండలంలో పూసుకుంట గ్రామంలోని కొండరెడ్ల గిరిజన కుటుంబాలను ఇంటింటికి తిరిగి మొబైల్ యాప్ ద్వారా సర్వే చేసి వాటికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరితగతిన సమర్పించాలని, కొండ రెడ్ల గిరిజన కుటుంబాలలోని అర్హులైన ప్రతి ఒక్కరిని మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్ చేసి అందరికీ పిఎం జన్మన్ పథకం ద్వారా నివాస గృహాలు అందే విధంగా సంబంధిత ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని, శనివారం నుండి మొబైల్ యాప్ ద్వారా సర్వే కార్యక్రమం ప్రారంభించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, అశ్వరావుపేట, దమ్మపేట ఎంపీడీవోలు పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నకిలి విత్తనాలను అరికట్టాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్




**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నకిలి విత్తనాలను అరికట్టే దిశలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, జిల్లా ఎస్.పి రోహిత్ రాజ్ సమక్షంలో టాస్క్ ఫోర్స్ అధికారులకు, ఇన్పుట్ డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో డీలర్లు పాటించ వలసిన విధి విధానాలు, విత్తన చట్టం –1966, విత్తన నియంత్రణ చట్టం–1983, విత్తన టాల్స్ –1968, ఈ పి యాక్ట్ –1983, ఈ పి యాక్ట్ 1968 వివిధ చట్టాలను అనుసరించి విత్తనాల అమ్మకంలో పాటించవలసిన జాగ్రత్తలు, పాటించకూడని అంశాలు మీద అవగాహన కల్పించడం జరిగింది. రైతులు విత్తనాలు తీసుకొని వారికి విదిగా బిల్లులు మీద సంతకం చేసి, మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని ఆదేశించారు. ఎక్కడైన చట్టవ్యతిక కార్యక్రమాలు జరిపినట్లైతే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు, పిడి, ఏడి కేసులు పెడతామని హెచ్చరించారు. అదేవిధంగా జిల్లాలో టాస్క్ ఫోర్స్, కమిటీలు ఇంటర్నల్ స్వాడ్, సంబంధిత మండల క్వాలిటీ ఇన్స్పెక్టర్, పోలుసు లు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ, లోకల్ బాడీ కే వేణుగోపాల్, విద్యచందన, కేవీకే కొఆర్డినేటర్. డా" లక్ష్మీ నారాయణమ్మ, డీసీఓ ఖుర్షిద్, డి హెచ్.ఎస్ఓ కిషోర్, డిఏఓ బాబురావు, వివిధ జిల్లాల్లో అధికారులు, డివిజన్ ఏడిఏ, ఎంఏఓ, ఇన్ పుట్ డీలర్లు పాల్గొన్నారు.

# గిరిజన యువత అన్ని రంగాల్లో ముందుండాలి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**దమ్మపేట,సూర్య (మేజర్‌న్యూస్)–** జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో నివసించే యువత అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని గిరిజన ప్రాంతాలు, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు, మైదాన ప్రాంతాల్లోని వలస గిరిజన యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగానే దమ్మపేట పోలీసుల ఆధ్వర్యంలో దమ్మపేట మండలంలోని కొండ రెడ్ల గ్రామమైన పూసుకుంటలోఉండే 12 మంది యువకులకు దమ్మపేట పోలీసుల ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్సులను ఇప్పించారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా వారికి లైసెన్స్ కాపీలను అందజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో,ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు. వారికి క్రీడా పోటీలు నిర్వహించడం,ఉద్యోగాలు సాధించేలా వారిని ప్రోత్సహించి కోచింగ్ ఇప్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఎంతోమంది ఏజెన్సీ ప్రాంత యువత మద్యానికి బానిసలై వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అన్నారు. కనీసం డ్రైవింగ్ లైసెన్సులు కూడా లేకుండా పోలీసుల వాహన తనిఖీలలో పట్టుబడుతున్నారని అన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్స్ లను ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పూసుకుంట గ్రామ యువతను వారి గ్రామ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

# జర్నలిస్టుల బాగోగులను ప్రభుత్వం పట్టించుకోవాలి

**ఏబీఎన్ రమేష్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియా నాయక్**



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్న జర్నలిస్టుల బాగోగులను ప్రభుత్వం పట్టించుకోవాలని ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ హ ర్సింగ్ నాయక్ అన్నారు. ఇల్లందు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ రమేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా బీఆర్ఎస్ మహిళా నేత, ఇల్లందుమాజీ ఎమ్మెల్యే హరిప్రియా నాయక్ శుక్రవారం నాడు పరామర్శించారు. రమేష్ ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీశారు. త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం పరితపించే జర్నలిస్టుల బాగోగుల కోసం ప్రభుత్వాలు మరింత దృష్టిసారించాల్సిన అవసరం ఉందని అన్నారు. బాధిత జర్నలిస్టు కుటుంబానికి తామున్నామంటూ భరోసానిచ్చారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు బీఆర్ఎస్ సీనియర్ నేత దిండిగల రాజేందర్, బీఆర్ఎస్ పట్టణ నాయకులు పరుచూరి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీలో దొంగలు పడ్డారు

**నియోజకవర్గ కన్వీనర్, టిపిసిసి సభ్యులు జేబీ శౌరి**



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ ) –** నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భావజాలానికి సంబంధంలేని వ్యక్తులు కొంత మంది దొంగల మాదిరిగా చేరి చెదల మాదిరిగా ఒక రాజకీయ పార్టీకి కోవర్టుగా మారీ భ్రష్టు పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారని టీపిసిసి సభ్యులు,కొత్తగూడెం నియోజకవర్గ కన్వీనర్ జేబీ శౌరి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన పరిశీలకులుగా వచ్చిన రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోదేం వీరయ్య కొత్తగూడెంలో సమావేశం ఏర్పాటు చేస్తే కొద్దిమంది సంబంధం లేని వ్యక్తులు రసా,బసా సృష్టించాలనే దురుద్దేశంతో గొడవలు సృష్టించారని మండిపడ్డారు. అత్యున్నత స్థాయిలో ఉన్న పార్టీ నాయకత్వాన్ని దుయ్యబట్టారని క్రమశిక్షణ లేకుండా పార్టీ పరువు తీసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఈ విషయం అధిష్టానం దృష్టికి వెళ్లిందని, టిపిసిసి బాధ్యుడుగా వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు పార్టీలో అలజడి సృష్టించిన వారిని ఉపేక్షించేది లేదని వెంటనే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ భావజాలం,సిద్ధాంతాలు అర్థం చేసుకునే వారు మాత్రమే పని చేస్తారని,పూటకో పార్టీ మారేవారు,ఇప్పటికే నాలుగు పార్టీలు మారిన వ్యక్తి అనుచరులు,అధికారం ఎక్కడ ఉంటే అక్కడ ఉండే బినామీ కాంట్రాక్టర్లు తమకు అవసరం లేదని తేల్చి చెప్పారు. ఆది నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అధికారం ఉన్నా లేకున్నా జెండా మోస్తూ ఎన్ని నిర్బంధాలు ఎదురైనా పార్టీలో ఉంటూ వస్తున్న వారిని అధికారం కోసం అప్పటికప్పుడు వచ్చిన వారు అవమానిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఈదేశంలో ఉన్న పేదవారి పక్షాన నిలుస్తుందని, అదేవిధంగా లౌకికవాదం,మత,సామరస్యం పాటిస్తూనే అన్ని వర్గాల అభిమానంతో ముందుకు వెళుతుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్ళి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఏ పార్టీతో పొత్తు లేకుండా ఒంటరిగా పోటీ చేసి గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, బిక్షపతి, తెలకపల్లి లక్ష్మయ్య, మైనార్టీ నాయకులు దావుద్,ఎస్సీ సెల్ నాయకులు ఎలకపల్లి లక్ష్మయ్య, పాల్గొన్నారు.

# కాకతీయ టయోటా షోరూం ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని



**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని విద్యానగర్ గ్రామపంచాయతీ ఖమ్మం కొత్తగూడెం జాతీయ రహదారిలో గల రాయల్ ఫర్నిచర్ షోరూమ్ ప్రక్కన నూతన కాకతీయ టయోటా కార్ షోరూమ్‌ను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టయోటా కంపెనీ వారు నూతన టెక్నాలజీతో రకరకాల కార్లు తయారుచేసి కొత్తగూడెం, పాల్వంచ పట్టణ ప్రజలకు ఈ నూతన షో రూమ్ ద్వారా పేద మధ్య తరగతి వారికి అది తక్కువ ధరలకు అందించాలని కోరారు. జిల్లా కేంద్రంలో షోరూం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రజలు వారికి నచ్చిన కార్లను కొనుగోలు చేసి టెక్నాలజీకి అనుకూలంగా కార్లను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఏ కారునైనా వివిధ ఫైనాన్స్ సంస్థల ద్వారా ఈఎంఐ పద్ధతిలో కొనుగోలు చేసుకోవచ్చునని, తక్షణమే ఎక్స్ఛేంజ్ సౌకర్యం కూడా కలదన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం సిబ్బంది, కస్టమర్లు, వివిధ ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ చైర్మన్ చీమలపాటి బిక్షం సతీమణి రాధమ్మ మృతి

### –రాధమ్మ మృతికి సంతాపం తెలిపిన పలు రాజకీయ పార్టీల నాయకులు



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు సొసైటీ చైర్మన్ చీమలపాటి భిక్షం సతీమణి రాధమ్మ(45) గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవా రం మృతి చెందారు.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చీమల పాటి బిక్షం రాధమ్మ దంపతులు ఇరువురు గురువారం మధిర మండలంలోని జాలిముడి గ్రామానికి రాధమ్మ తల్లి దశదిన కార్యక్రమానికి హాజరై తిరుగు ప్రయాణంలో వైరా మండలం విప్పలమడక గ్రామం వద్ద ద్విచక్ర వాహనంపై నుంచి ప్రమాదవశాత్తు జారిపడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయని, చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్స కొరకు హైదరాబాదు తీసుకువెళ్లా లని డాక్టర్లు సూచించారని, హైదరాబాదులో ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొం దుతూ ఆమె తుది శ్వాస విడిచారని పేర్కొన్నారు.రాధమ్మ మరణం పట్ల పలువురు రాజకీయ పార్టీల నాయకులు,ప్రముఖులు ప్రగాఢ సంతాప సానుభూతి తెలిపారు.

## ఇంజనీరింగ్ విద్యార్థికి స్ఫూర్తి పౌండేషన్ ఆర్థిక చేయూత



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మే 23 :** కల్లూరు మునిసిపాలిటీ కి చెందిన విద్యార్థి గంపల ఉమాసాయి దీపక్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం సి ఎస్ సి విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ యాదాద్రి భువనగిరి నందు విద్యను అభ్యసిస్తున్నారు. ఇది ఇలా ఉండగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగలేని కారణంగా కాలేజీ ఫీజు లు చెల్లించలేని పరిస్థితి లో స్ఫూర్తి పౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమంలను పత్రిక కథనాల ద్వారా తెలుసుకొని స్ఫూర్తి పౌండేషన్ ప్రతినిధి పేద విద్యార్థుల ఆశాదీపం, వరక రామారావును సంప్రదించగా వారి స్థితిగతులు పరిశీలించి స్ఫూర్తి పౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ దృష్టికి తీసుకెళ్లగా స్ఫూర్తి పౌండేషన్ ధాతల సహకారంతో స్ఫూర్తి పౌండేషన్ బోర్డు సభ్యులు తేజస్విని, వావిలాల సమక్షంలో ఒక లక్షా ఎనిమిది వేల రూపాయిలు చెక్ ను విద్యార్థికి తల్లీ దండ్రి సమక్షంలో శుక్రవారం అందజేశారు మా ఆర్థిక పరిస్థిని అర్థం చేసుకొని ఆపదకాలంలో ఆపన్న హస్తంలా మీ ఆర్థిక చేయూతకు జీవితాంతం ఋణపడి ఉంటామని, మేము సైతం సమాజానికి సేవ చేస్తామని హర్షం వ్యక్తం చేస్తూ స్ఫూర్తి పౌండేషన్ దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మెగా జాబ్ మేళాను నిరిగ్యోగయువతి యువకులు సద్వినియోగం చేసుకోండి

### :– యువజన కాంగ్రెస్ నాయకులుపమ్మి అశోక్



**వైరాసూర్యమేజర్ న్యూస్ః** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ యువజన కాం గ్రెస్ పక్షాన వైరా నియోజకవర్గంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులు వైరా లో శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సారధ్యంలో సింగరేణి సంస్థల సహకారంతో వైరా నియోజకవర్గంలో భారీ ఎత్తున నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా లను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగ యువతీ యువకులకు మన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ భారీ ఎత్తున మెగా జాబ్ మేళాలు 90 కార్పొరేట్ కంపెనీలను వైరా నియోజకవర్గ కేంద్రానికి తీసుకువచ్చి ఉద్యోగ కల్పన చేస్తున్న మన ఎమ్మెల్యే గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు ఈ యొక్క సదవకాశాన్ని ప్రతి ఒక్కరు విని యోగించుకోవాలని కోరుకుం టున్నాము. కార్యక్రమంలో పాలేటి నరసింహారావు, వైరా నియోజ కవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోట కూర గోపి, మల్లు రామకృష్ణ, ధరవత్ శంకర్ నాయక్, కంభంపాటి సత్యనారాయణ, కుమ్మరికుంటల ఉపేందర్, చల్లగొండ్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభ కార్యక్రమాలకు హాజరైన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనన్న





**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–** తెలంగాణా రెవెన్యూ గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం మండలం లోని పలు శుభకార్యాలకు విచ్చేసిన సందర్భంగా మీనవోలు గ్రామం లో వద్ద మొదటి సారిగా మంత్రి హోదాలో మండలానికి విచ్చేసిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ముందుగా ఎర్రుపాలెం టౌన్ లో జరిగే అయిలూరి బాల్ రెడ్డి శివ కుమారి దంపతుల కుమారుడు అజయ్ కుమార్ రెడ్డి ,నవ్య వివాహ కార్యక్రమం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు బహుకరిం చారు.అనంతరం జమలాపురం రెడ్డి కళ్యాణ మండపం లో యర్రం రెడ్డి నాగేశ్వర రెడ్డి శివకుమారి దంపతుల కుమారుడు శివ రాంమ్ రెడ్డి,నవ్యా రెడ్డి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు బహుకరించారు. అదే గ్రామ వాసి ముల్లంగి గాబ్రియేల్ ఇటీవల అనారోగ్యంతో ఆపరేషన్ జరగగా వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి తన వంతు ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం కాపర్తి శ్రీనివాసా చారి ఇటీవల బైపాస్ సర్జరీ జరగటం తో ఆయన ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు .ఈ కార్య క్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి. సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, కోట రాంబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు అనుమోలు వెంకటకృష్ణారావు, బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, శీలం శ్రీనివాస్ రెడ్డి,కంచర్ల వెంకట నరసయ్య, యరమల పూర్ణచంద్రారెడ్డి, షేక్ ఇస్మాయిల్, సొసైటీ చైర్మన్ మూల్పురి. శ్రీనివాసరావు, కడియం శ్రీనివాసరావు, పంబి శివ, మీడియా ఇంచార్జ్ మల్లెల లక్ష్మణరావు, జి. బాబురావు,వేమిరెడ్డి త్రివేణి,దేవరకొండ రాజీవ్ గాంధీ, రాజు,నన్నపనేని రామారావు, అంకశాల శ్రీనివాసరావు, పసుపులేటి వెంకటనారాయణ, మొగిలి అప్పారావు, మురళి, పురుషోత్తమ రాజు,బుర్ర నారాయణ, దేవరకొండ శ్రీనివాసరావు, జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖమ్మం నియోజకవర్గంలో పర్యటించిన మాజీ మంత్రి పువ్వాడ..





**ఖమ్మం (సూర్య బ్యూరో):** మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఈరోజు ఖమ్మం నగరం మరియు రఘునాథపాలెం మండలం, చింతకాని మండలం నందు పర్యటించి పలు కార్యక్రమాలకు హాజరయ్యారు.ఖమ్మం తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ నాయకుడు డోకుపర్తి సుబ్బారావు కుమార్తె లోహిత వివాహ వేడుకకు హాజరై వధువుకు చీరాసారే సమర్పించి 50వేల రూపాయలు పెళ్లి కానుక అందజేసి వధువును ఆశీర్వదించారు. ఖమ్మం హర్ష కన్వెంక్షన్ నందు అడ్వాకేట్ అయితం రవీంద్ర కుమారుడు తరుణ్ రామ్ –సిరివెన్నెల వివాహనికి హాజరై వధువరులను ఆశీర్వదించారు.చింతకాని మండలం కోదుమూరు గ్రామం నందు దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షుడు బడే సాహెబ్ కుమారుడు ఆరిఫ్ హుస్సేన్ –అమిషా బేగం వివాహనికి హాజరై వధువరులను ఆశీర్వదించారు .రఘునాథపాలెం మండలం కోయచెలక గ్రామం నందు బిఆర్ఎస్ నాయకుడు అమరం వెంకటేశ్వర్లు కుమారుడు సందీప్ –త్రివేణి వివాహనికి హాజరై వధువరులను ఆశీర్వదించారు.ఖమ్మం ప్రకాష్ నగర్ దడాల మహేష్ ఇటీవల మమత హాస్పిటల్ నందు శస్త్ర చికిత్స చేయించుకున్నారు వారి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఖమ్మం రూరల్ మారెమ్మ తల్లి టెంపుల్ నందు కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ మనవడు వేదాన్ష్ అన్నప్రాసన మహోత్సవానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మండల అధ్యక్షుడు వీరునాయక్,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ %=జీజ% కృష్ణ,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ కూరాకుల వలరాజు,డోన్వాన్ రవి,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్,యూత్ అధ్యక్షుడు దేవభక్తిని కిషోర్,మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి,ఎస్టీ సెల్ అధ్యక్షుడు సురేష్,సినీయర్ నాయకులు అమరగాని వెంకన్న,మాజీ సర్పంచ్ మాధంశెట్టి హరిప్రసాద్,మెంటం రామారావు,కొంటెముక్కల వెంకటేశ్వర్లు,చెరుకూరి ప్రదీప్,నాయకులు గొల్లపుడి రాంప్రసాద్,చిలకల వెంకటనర్సయ్య,దడాల రఘు, పాలడుగు పాపారావు,కోప్పెరా నరసింహారావు,పత్తిపాక రమేష్,ఎర్రా అప్పారావు,కోడి లింగయ్య,మాటేటి కిరణ్,షకీనా,ఉస్మాన్,ఆరెంపులవీరభద్రం,భూక్యా అశోక్, వీరేందర్,జానీ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




## పిసిసి చీఫ్, మంత్రి పొన్నం, కలిసిన మనోహర్





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభా కర్, లను రాష్ట్ర యువ జన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి మనోహర్ నాయుడు శు క్రవారం మర్యాద పూర్వకం గా కలిశారు. పెనుబల్లి మండలం యడ్ల బంజరు గ్రామానికి చెందిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి మనోహర్ నాయుడు కొంతకాలం గా అనారోగ్యం తో ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. గత వారం మనోహర్ నాయుడు ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్న పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫోన్ లో పరామర్శించి ఆరోగ్యం కుదుటపడ్డాక గాంధీ భవన్ కు రావాల్సిందిగా తెలపగా శు క్రవారం గాంధీభవన్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్బంగా పార్టీ అండగా ఉంటుందని పిసిసి చీఫ్ తెలిపారని అన్నారు. అనంతరం మినిస్టర్ క్వార్టర్స్ లో ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ ను, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ను, బిసి కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ ను, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనరెడ్డి ని కలుసుకుని వారిని సన్మానించారు.

## మాజీ సర్పంచ్ కొమ్మూరి గోపాలరావు మాతృమూర్తి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):** ఎర్రపాలెం మండలం రామాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొమ్మూరి గోపాలరావు మాతృమూర్తి సుశీలమ్మ శుక్రవారం కన్నుమూశారు. ఈ వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సుశీలమ్మ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన ఆయన, గోపాలరావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# చెక్ పోస్ట్ లను తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్



## -పశువుల రవాణా విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లా సరిహద్దులలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాదరావు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.పశువుల అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా మండలం పాలడుగులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను శుక్రవారం సందర్శించిన అడిషనల్ డీసీపీ పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ... అక్రమ రవాణా నియంత్రించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో 24x7 నిరంతర పర్యవేక్షణ వుండాలని అన్నారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను పోలీసులు మినహా ఏ సంస్థలు/ కార్యకర్తలు వాహనాలను స్వయంగా ఆపకూడదని, నిబంధనలు విరుద్ధంగా అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొని రావద్దని అన్నారు. ఏదైనా సమస్య వుంటే పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. సరిహద్దు చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేస్తారని అన్నారు.బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా,మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# లక్క పురుగు నివారణకు చర్యలు చేపడతానన్న వేర్హౌస్ గోడౌన్స్ మేనేజర్ పెద్దతండా

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఏదుల పురం మున్సిపాలిటీ పరిధిలో పెద్దతండా సాయి ప్రభాత నగర్ లో వేర్హౌస్ గోడౌన్ నుండి పురుగులు వచ్చి కాలని ప్రజలను భయ భ్రాంతులకు గురి చెస్తున్నవి ఇవి వేసవి కాలంలో చాలా ఇబ్బంది కారం గావుతుంది దీని గురించి పురుగుల నివారణకి నిన్న మున్సిపల్ కమిషనర్ కి చెప్పడం జరిగింది, గోడౌన్ మేనేజర్ కి ఫోన్ చేసి చెప్పడం జరిగింది.దీనిపై సానుకూలంగా స్పందించి లక్క పురుగు నివారణకు తగ్గిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మరియు వేర్హౌస్ గోడౌన్ మేనేజర్ చెప్పటం జరిగింది.

# కర్ణాటకలో సైబర్ నేరస్థుడిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మనీ లాండరింగ్ కేసులో అరెస్టు చేస్తామని ఖమ్మంకి చెందిన రిటైర్డ్ ఉద్యోగిని బెదిరించి, డిజిటల్ అరెస్టు చేసి సుమారు 1.12 కోట్ల రూపాయలు దోచుకున్న కేసులో వ్యక్తిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు కర్ణాటకలోని హుబ్లీలో అరెస్టు చేసినట్లు సి.పి. సునీల్ దత్ గారు తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం అర్బన్ మండలంలోని టీచర్స్ కాలనికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి అయిన నాగుల బ్రహ్మం గారికి ఫోన్ లో మనీ లాండరింగ్ పాల్పడారని, ముంబాయి పోలీసులమని, అరెస్టు చేస్తామని బెదిరించి, అక్టోబర్– 2024 లో పలు ధఫాలుగా సుమారు 1.12 కోట్ల రూపాయలు దోచుకున్న కేసులో రూ. 32 లక్షలు అకౌంటికి వెళ్ళిన మహ్మద్ జాఫర్ బెల్గాం, వయస్సు 40 సం? రాల వ్యక్తిని కర్ణాటకలోని హుబ్లీలో అరెస్టు చేసినట్లు, నిందుతున్ని సైబర్ క్రైమ్ కోర్టులో హాజరుపరిచి, రిమాండ్ కి తరలించారు అని తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించి, కర్ణాటకలోని హుబ్లీలో నిందుతున్ని అరెస్టు చేసి, ఖమ్మంకి ట్రాన్సిట్ వారెంట్ ద్వారా తీసుకువచ్చిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, %జం.=.ఎ%. ఫణిందర్ గారిని, ఎస్సై రంజిత్ కుమార్ గారిని, సహకరించిన ఎస్సై విజయకుమార్ మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి.గారు. అభినందించారు.

# ఆపదలో ఉన్న వారికి ఆదుకునే వారు దేవుడితో సమానం -ఎమ్మెల్యే మట్ట

## - యువసేవ సమితి ఆధ్వర్యంలో రూ 41,010ఆర్థిక సాయం.

## - ఎమ్మెల్యే మట్ట రాగమయి చేతుల మీదుగా అందచేత

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
మర్లపాడు గ్రామానికి చెందిన బాలల వేణు ఎడమ కాలు ఎడమ చేయి పడిపోయి సర్జరీ కోసం హైదరాబాద్ హిమ్స్ ఆస్పత్రిలో ఉంటే వారు యువ సేవాసమితి మర్లపాడు ఇంచార్జ్ మందపాటి సాయి సంప్రదించి వారి ద్వారా దాతల సహకారంతో 41, 010 రూపాయలను శుక్రవారం నాడు వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా అందించడం జరిగింది .ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ యువసేవ సమితి యువకులు అనేక కార్యక్రమాలు నిర్వహించడం ,యువతకు స్ఫూర్తి, ప్రతి ఒక్కళ్ళు సమాజ సేవలో తనవంతుగా సహాయం చేస్తూ మనో సంతోషంగా ఉంటూ మనతో ఉన్న వారిని సంతోషంగా ఉంచాలని ఆపదలో ఉన్న వారికి ఆదుకునే వారే దేవుడని ... భవిష్యత్తులో యువసేవ సమితి అనేక కార్యక్రమాలు చేయాలని కోరుతున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువసేవ సమితి వ్యవస్థాపకులు జొన్నగట్ల రాజు, యువసేవ సమితి సత్తుపల్లి ఇంచార్జ్ తన్నీరు మురళి, యువసేవ సమితి కల్లూరుగూడెం ఇంచార్జ్ ఖమ్మంపాటి రామకృష్ణ, యువసేవ సమితి డైరెక్టర్ సుంచార్జీలు పాల్గొన్నారు.



# "ఆపరేషన్ సింధూర్"తో భారత జాతి గర్వించింది

## - భారత సైన్యానికి గౌరవ సూచికగా తిరంగయాత్ర

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి, వియ్యం బంజర్ గ్రామాల్లో తిరంగ యాత్రను చేపట్టారు. ఆపరేషన్ సిందూర్ హరిత్రాత్మక విజయం దేశం మొత్తాన్ని గర్వంతో నింపింది. ఆపరేషన్ సింధూరం సమయంలో భారత సైన్యం మరి ముఖ్యంగా భారత వాయుసేన ప్రదర్శించిన ధైర్యం, వ్యూహం ప్రతి భారతీయుడికి ప్రేరణగా నిలిచాయి. పెహల్గం లో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత సైన్యం పాకిస్తాన్లోని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసి ఉగ్ర మూకలను మట్టుపెట్టిన వైనం ప్రపంచ దేశాలకు భారతదేశ సత్తాను సాటి చెప్పి ఉగ్ర పేరిత పాకిస్తాన్ కు గట్టి గుణపాఠం చెప్పాయి. వాయుసేనలోని వీర నారీమణులు సోఫియా ఖురేషి, వ్యోమిక సింగ్ తెగువ ధైర్య సాహసాలతో 25 నిమిషాల్లోనే లక్ష్యాన్ని పూర్తి చేశారు. కేవలం మూడు రోజుల్లోనే పాకిస్తాన్ లోని ఉగ్రవాదుల్ని, సైనికుల్ని మట్టి కరిపించి మరోసారి విజయ గర్వంతో భారతదేశ జెండా రెపరెపలాడింది. ఈ అద్భుతమైన విజయానికి భారత త్రిదళానికి గౌరవ సూచికగా దేశమంతట తిరంగ యాత్రను చేపట్టి భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తున్నారు. భారతదేశం గర్వించదగ్గ ఈ విజయానికి భారత సేనలకు మద్దతుగా పెనుబల్లి మండలం వియం బంజర్,





పెనుబల్లి గ్రామాలలో జాతీయ పతాకాన్ని రెపరెపలాడిస్తూ భారతమాతకు జై, జై కిసాన్ అనే నినాదంతో భారీ ర్యాలీని చేపట్టి దేశభక్తిని చాటారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు:-సీ.ఐ

**వైరా సూర్య మేజర్ న్యూస్ :-**
శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సాగర్ అన్నారు.పోలీస్ స్టేషన్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ జయంతి,రాబోయే బక్రీద్ పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ సాగర్ ఆదేశించారు. ఈసమావేశంలో స్థానిక ఎస్సై రామారావు తో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు,మత పెద్దలు పాల్గొన్నారు.



# నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత....

## -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,-ప్రజలను ఒప్పించి అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

## -ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 2వ డివిజన్ పాండురంగాపురంలో స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
అభివృద్ధిలో ముందంజలో ఉన్న ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యతని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి, మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 2వ డివిజన్ లోని పాండురంగాపురంలో పర్యటించి కోటి రూపాయలతో నిర్మించనున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పాండురంగాపురం ఖమ్మం నగరానికి దూరంగా ఉండేదని, నేడు కాలక్రమేణా అభివృద్ధి చెంది నగరంలో కలిసిపోయిందని అన్నారు. రెండు, మూడవ డివిజన్ లో అవసరమైన అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం వంటి పథకాలను అమలు చేయాలని అన్నారు. రోడ్ల వెడల్పు, డ్రైయిన్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు ప్రజలను ఒప్పించి చేయని పక్షంలో నగరవాసులు వరదల సమయంలో మరొకసారి ఇబ్బందులకు గురవుతారని మంత్రి తెలిపారు. 50 సంవత్సరాల కాలం ఖమ్మం నగరం అభివృద్ధిని అంచనా వేస్తూ అవసరమైన త్రాగునీరు, రోడ్లు, ఇతర మౌలిక వసతులు కల్పన చేయాలని అన్నారు. వర్షాకాలం రానున్న నేపథ్యంలో మురికి కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. పాండురంగాపురం ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుతూ, మొక్కలు పెంచుకుంటే మనకు ఆహ్లాదకరమైన వాతావరణం తో పాటు మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ప్రజలను ఒప్పించి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, స్థానిక కార్పొరేటర్, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఆటంకాలను అధిగమించాలని అన్నారు. డ్రైయిన్ నిర్మాణ పనులకు వెంటనే పెగ్ మార్కింగ్ చేయాలని అన్నారు ప్రభుత్వ భూములు ఆక్రమణ గురి కాకుండా చూడాలని అన్నారు. నగరంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు గ్రౌండింగ్ కావాలని, ప్రభుత్వం విడుదల చేసే నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, త్రాగునీటి సరఫరా కోసం మరో 220 కోట్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు.

ఖమ్మం నగరానికి చుట్టు పక్కల జాతీయ రహదారులు వచ్చాయని, రైల్వే కనెక్టివిటీ ఉందని, మంచి వైద్య సదుపాయాలు, విద్యా సంస్థలు ఏర్పడ్డాయని, వైద్య కళాశాల, స్టేడియం నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. నగరం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రశాంతంగా, పరిశుభ్రంగా ఉంచే బాధ్యత అందరిపై ఉందని అన్నారు మతాలు, కులాల మధ్య గొడవలు పెట్టి పబ్బం గడుపుకోవాలి అనుకునే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి తెలిపారు. ప్రజలంతా సోదరుల్లా కలిసి ఉంటేనే ఆనందంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం ఆర్డిఓ నరసింహారావు, కార్పొరేటర్ లు మలీదు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళి, సైదులు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన పాలేరు సాగర్ యూటీ పనులు

## -ఎట్టి పరిస్థితుల్లోనూ జూలై 10లోగా నీటిని విడుదల చేయాల్సిందే

## -పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ... రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే పాలేరులోని నాగార్జున సాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ ( యూటీ) నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ వచ్చే జూలై 10వ తేదీనాటికి పూర్తిచేసి వానాకాలం సీజన్‌కు రైతాంగానికి నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. శుక్రవారం మంత్రి, కూసుమంచి మండలం జుజ్జులరావుపేటలో జరుగుతున్న పాలేరు సాగర్ కాలువ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు సెప్టెంబర్‌లో పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం జుజ్జులరావు పేట సమీపంలో పాలేరు రిజర్వాయర్ దగ్గర ప్రధాన కాలువపై అండర్ టన్నెల్ (యూటీ) కొట్టుకుపోయిందన్నారు. రైతులకు ఇబ్బంది కలగకూడదన్న ఆలోచనతో అప్పట్లో తాత్కాలిక ఏర్పాట్లు చేసి సాగునీటిని అందించడం జరిగిందని తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన రూ. 14.20 కోట్లతో ఈ యూటీ కాలువ మరమ్మతులను ప్రారంభించడం జరిగిందని, ఖమ్మం జిల్లాలో వ్యవసాయ రంగానికి జీవనాధారమైన ఈ కాలువ మరమ్మతులను పూర్తిచేసి సాగునీరు అందిస్తామని అన్నారు. దీనివలన ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుండగా, ఒక్క పాలేరు నియోజకవర్గంలో 1.33 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అత్యంత ప్రాధాన్యతా క్రమంలో అవసరమైతే రోజుకు రెండు షిఫ్టుల క్రమంలో పనిచేసి గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి తనిఖీల సందర్భంగా ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, డిఇ రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు వున్నారు.

# సిపిఐ సానుభూతిపరురాలు మృతి

## – నివాళులర్పించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్** : ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన సిపిఐ సానుభూతిపరురాలు ఆడెపు చిట్టెమ్మ (74) అనారోగ్యంతో శుక్రవారం ఇంటి వద్ద మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. మృతురాలికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ మండల సమితి సభ్యులు దండి రంగారావు, వెంపటి సురేందర్, వెంపటి రాము, ఏఐవైఎఫ్ యువజన సంఘం సభ్యులు మిరియాల నరుణ్ తేజ్, అక్కినపల్లి దేవయ్య, రెబ్బగొండ్ల గోపి తదితరులు ఉన్నారు.

# వివాహ మహోత్సవంలో కుటుంబ సమేతంగా హాజరైన మాజీ ఎమ్మెల్యే కందాళ...



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలంలో ముదిగొండ రోడ్, వెంకటగిరి క్రాస్ రోడ్ సమీపంలోని శ్రీ హర్ష కన్వెన్షన్ హాల్‌లో కందాళ క్రాంతి కుమార్ వీణల కుమార్తె సిరివెన్నెల మరియు తరుణ్ రామ్ వివాహ మహోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ,మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి మరియు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# వివాహ మహోత్సవానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే కందాళ



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలంలోని పోలేపల్లి గ్రామంలో సీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో గుండమాల శ్రీనివాస్ లతాకుమారి దంపతుల వారి కుమారుడు శ్రీకాంత్ వెడ్స్ లక్ష్మీ ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన లిపాలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గౌరవ కందాళ ఉపేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు , మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల నెరవేరిన వేళ....



**– 599 మంది ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ.,– లబ్ధిదారుల ముఖాల్లోని సంతోషం చూసి కడుపు నిండిపోయింది ,– అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు – పేద వాడి సొంతింటి కల నెరవేర్చి తీరుతాం, – ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్**







**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ఇల్లు లేని పేదవాడు ఇప్పుడిప్పుడే అని ఎదురుచూసిన వేళ రానే వచ్చింది. ఇందిరమ్మ ప్రభుత్వం సొంత ఇంటి నిర్మాణానికి పట్టాల అందుకున్న వేళ లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెల్లి విరిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి సొంత ఇల్లు కట్టుకునేందుకు పేదవాడి సొంతింటి కలలను నెరవేర్చింది. సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు శుక్రవారం పంపిణీ చేశారు. పేదవాడి సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారుల ముఖాల్లోని ఆనందం సంతోషం చూస్తుంటే కడుపు నిండా మంచి భోజనం చేసినట్లు కడుపు నిండి పోయిందని గత పది సంవత్సరాలుగా సొంత ఇల్లు లేక నిరాశ నిస్ప్రోలతో ఇల్లు కట్టుకోగలమా అని నిరాశతో మునిగిపోయిన వేళ కాంగ్రెస్ ప్రభుత్వం సొంత ఇంటి కలను నెరవేర్చి నిజమైన ఇందిరమ్మ రాజ్యంమని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరూపించిందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పెనుబల్లి మండలంలో ఇందిరమ్మ ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమం లో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పాల్గోన్నారు. 599 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పట్టుమని సంవత్సరానికి 10 ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక టిఆర్ఎస్, బిజెపి పార్టీలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి పేదవాడికి సోంతింటి కల ఇందిరమ్మ రాజ్యంలోనే నేరవేరుతుందని అన్నారు. గత పదేళ్ళల్లో బిఆరెస్ ప్రభుత్వం ఇళ్ళు ఇవ్వకుండా కాలం వెల్లబుచ్చిందని నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు నాసిరకంగా ఉన్నాయని పట్టుకుంటే గోడ పెచ్చులు ఊడిపోయ్యే పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఇస్తూంటే ప్రతి పక్షాలు మాత్రం అబ్బద్దాలు అడుతున్నారని కాంగ్రెస్ వాళ్ళకే ఇస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న నాలుగు సంవత్సరాలలో 15 వేల నుండి 20 ఏరా ఇల్లు వస్తాయి అని ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరు తుందని ఆమె



హామీ ఇచ్చారు. ముగ్గుం ^ు మంత్రుల సహకారంతో అభివృద్ధి పరుగులు తీస్తుందని అన్నారు. ప్రతి పక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలు తిప్పికొట్టి ప్రతి పక్షాలకు బుద్ది వచ్చేలా రానున్న రోజుల్లో సంపూర్ణ మద్దతుతో అభివృద్ధి చేస్తానని రానున్న స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని కొరారు. రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అత్యధికంగా 700 కోట్ల రూపాయల నిధులుతో తీసుకొచ్చామని 15 నెలల కాలంలోని పూర్తిస్థాయి అభివృద్ధి చేసి చూపించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేందర్, ఎంపీడీవో అన్నపూర్ణ, తహసిల్దార్ రమేష్, పెనుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, చీకటి రావ ౹రావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, భాగం నీరజ, పసుమర్తి విశ్వనాథ్, రాజబోయిన కోటేశ్వరావు, మేక తొట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్, షేక్ కరిముల్లా, బొర్రా కోటేశ్వరావు, అలుగోజు చిన్న స్వామి, ఈడ కమల ాకర్, మాలోత్ రాధాకృష్ణ, బుక్క కృష్ణవేణి, కావిటి శ్రీను, కాకా వెంకటేశ్వరావు, పోతురాజు కిషోర్, గాయం శ్రీను, దొంతు మాధవరావు, కేలోతు సురేష్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## మెగా జాబ్ మేళా నిర్వహణపై గోపాల్ రెడ్డి విస్తృత ప్రచారం

### –యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –**

మండలంలోని పడమటి నరసాపురం గ్రామంలో 24 వ తేదీ శనివారం వైరా పట్టణంలో జరిగే మెగా జాబ్ మేళా కొరకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు లేళ్ల గోపాల్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని నిరుద్యోగ యువతతో గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వైరా పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ,జూనియర్ కళాశాలలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క,వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ చొరవతో సింగరేణి కాలరీస్ సంస్థ సహకారంతో 80 ప్రైవేటు కంపెనీలలో 5 వేలకు పైగా ఉద్యోగ





అవకాశాలను యువత పొందవచ్చని పేర్కొన్నారు. పదవ తరగతి ఆపై ఉన్నత చదువు కొనసాగించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేకపోయిన నిరుద్యోగ యువత ఈ సదావకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగ ఉపాధి రంగాల్లో స్థిరపడాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయం, గ్రామ ప్రధాన కూడళ్లలో మెగా జాబ్ మేళా పై విస్తృత ప్రచారం నిర్వహిస్తు వాల్ పోస్టర్లను కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హారిక,మాజీ ఉపసర్పంచ్ హరీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం సేవించి లారీలు నడిపితే కఠిన చర్యలు

### –రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి, –కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్

**కొత్తగూడెం క్రైమ్,సూర్య(మేజర్ న్యూస్)–**

మద్యం సేవించి లారీలు నడుపుతూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 3 ఇంక్లైన్ లారీ యూనియన్ ఆఫీస్ ప్రాంగణంలో లారీ డ్రైవర్లకు శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ బాధ్యతగా మెలగాలని సూచించారు. మద్యం సేవించి వాహనా లను నడపకూడదని తెలిపారు. నిద్రలేమితో వాహనాలను నడిపితే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఎప్పటికప్పుడు తమ వాహనాల ఇంజన్లు,టైర్లు చెక్ చేసుకోవాలని తెలిపారు.





సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. మితిమీరిన వేగంతో వాహ నాలను నిర్లక్ష్యంగా నడుపుతూ రోడ్డు ప్రమా దాలకు కారణమయ్యే వ్యక్తులను, వాహనా లను చట్ట ప్రకారం కోర్టుకు తరలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వన్టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,2టౌన్ ఎస్సై కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రులను తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్ నాయక్






**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)–**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో గల చిట్టీ రామవరం, బస్తీ దవాఖానను, పాత కొత్తగూడెం ఆరోగ్య కేంద్రాని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఓపీ సేవలు ఎలా అందుతున్నాయో ప్రజలను అడిగితెలుసు కున్నారు. ఎమర్జెన్సీ మందుల నిర్వహణ, ఐపీ నిర్వహణ, బీపీ , షుగర్ వ్యాధిగ్రస్తు లకు మందులు పంపిణి చేయడం, టిహెచ్ యూబి రక్త పరీక్ష నమూనాలు సేకరించడం చేయాలని, అత్యవసరమైన మందులు అన్ని వేళలు అందుబాటులో ఉంచుకోవాలని, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహించాలని, సిబ్బంది పరిస రాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాత కొత్తగూడెంను సందర్శించారు.

ఎమర్జెన్సీ మందులు అందు బాటులో ఉంచుకోవాలని, జ్వరం కేసులు, వాంతులు విరోచనాలు కేసులు పట్ల అప్రమత్తంగా ఉండాలని వడదెబ్బ తగలకుండా ఓఆర్.ఎస్ అందుబాటులో ఉంచి, వడదెబ్బ పై ప్రజలు ఆరోగ్య విద్యా బోధన చేయాలని, వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, డాక్టర్ అజయ్,పాయం శ్రీనివాస్,హెచ్ ఈఓ రాంప్రసాద్, బస్తీ దావఖానా సిబ్బంది పాల్గొన్నారు.

## జూలూరుపాడులో సోప్ పీట్‌లను పరిశీలించిన డిపిఓ చంద్రమౌళి




**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్)–** జూలూరుపాడు మండల కేంద్రంలో రహదారి వెంట ఏర్పాటు చేస్తున్న ఇంకుడు గుంటలను జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి పరిశీలించారు. జూలూరుపాడు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణాల్లో,రహదారుల వెంట జరుగుతున్న సోప్ పిట్స్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని మండల అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ తులసీరామ్, వెంగన్నపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ,సిబ్బంది పాల్గొన్నారు.

## వాకింగ్ ట్రాక్ పనులను పర్యవేక్షించిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలో సింగరేణి కార్మిక ప్రాంతమైన రామవరం గణేష్ చమన్ పార్క్ ను కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఐఎన్టియుసి నాయకులతో కలిసి పార్క్ లో జరుగుతున్న వాకింగ్ ట్రాక్ పనులను శుక్రవారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వాకర్స్‌కు, స్పోర్ట్స్ మెన్‌లకు ఉపయోగకరమైన వాలీబాల్ కోర్టు, షటిల్ కోర్టు, ఓపెన్ జిమ్‌లకు కావలసిన లైటింగ్, ఫోటోషూట్‌కు కావలసిన విధంగా పార్కులను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు ఎస్కే గౌస్, ఎండి సత్తార్ పాష, శనగరపు కుమార్, పోశం శ్రీనివాస్, కాల్వల శ్రీనివాస్, భాను కమల్,రామాచారి, రాధాకృష్ణ, రవీందర్, రెడ్డి, ఏమర్సన్, శ్రీనివాస్, వాల్సన్, ఏడుకొండలు, స్పోర్ట్స్ మెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులలో 17 మందికి జరిమానా




**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 17 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు శుక్రవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్.ఐ జి. విజయ, కథనం ప్రకారం.. ప్రజా ఇబ్బంది కలిగిస్తున్నారని ఒకరికి టి. రాకేష్ వాహనాలు నడుపుతుండగా ఇద్దరు ఆపి బ్రేత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా, జరిమానా విధించారు.అన్నపురెడ్డిపల్లి ఎస్.హెచ్.ఓ.సి.హెచ్. చంద్రశేఖరరెడ్డి కథనం ప్రకారం ఆరుగురు మద్యం త్రాగి వాహనంలో నడుచుండగా బ్రీతింగ్ అనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం త్రాగినట్లు రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా అట్టి నేరం ఒప్పుకొనగా మేజిస్ట్రేట్ జరిమానా విధించగా, అట్టి జరిమానా చెల్లించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా 8మంది వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు.వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు.వెంటనే జరిమానాలు విధించగా ఆ జరిమానాలు చెల్లించారు.

## రాజ్యాంగ పరిరక్షణ సదస్సును జయప్రదం చేయాలి

### మాల మహానాడు జిల్లా కార్యదర్శి ప్రభాకర్



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** ఈ నెల 25న భద్రాచలంలో కేకే ఫంక్షన్ హాల్లో జరిగే రాజ్యాంగ పరిరక్షణ సమావేశాన్ని జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లా కార్యదర్శి పరమ ప్రభాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథులు, వక్తలుగా తెలంగాణ రాష్ట్ర, జాతీయ మాల మహానాడు వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పాల్గొననున్నట్లు తెలిపారు. జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, భద్రాద్రి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, మహిళా అధ్యక్షురాలు బోడ దివ్య, కార్యదర్శి మద్దేటి జయల సూచనల జరిగే రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. అదే క్రమంలో దేశవ్యాప్తంగా రాజ్యాంగం, క్రైస్తవులు, ముస్లింల వర్గాలపై జరుగుతున్న అఘాయిత్యాలు అసమానతల పట్ల అవగాహన పెంచుకునేందుకు ఎమ్మెల్సీ, డాక్టర్ దయాకర్ ఆధ్వర్యంలో ఆర్టికల్ 14,15, 17,19,25,26 చట్టాలపై ప్రత్యేక అవగాహన కల్పించనున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి గుండాల, ఆళ్లపల్లి మండలాల్లోని హరిజన గిరిజన వెనుకబడిన మైనార్టీ వర్గాల ప్రజలందరూ రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సింగరేణి ప్రాంతంలో అందరినీ పట్టభద్రులుగా తీర్చిదిద్దటమే లక్ష్యం

### సింగరేణితో అంబేద్కర్ యూనివర్సిటీ చర్చలు

### త్వరలో పూర్తి కార్యాచరణతో ఎం ఓ యు

### అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి,సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, సమీప గ్రామాలకు చెందిన అందరికీ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా విద్యా అవకాశాలు అందిస్తూ అందరినీ విద్యలో పట్టభద్రులుగా తీర్చిదిద్దడానికి బృహత్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఘంటా చక్రపాణి, సింగరేణి సంస్థ ఛైర్మన్,ఎండీ ఎన్.బలరామ్ వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనపై కార్మికులను, వారి కుటుంబ సభ్యులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలపై శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్‌లో చర్చించారు. సింగరేణి ఆధ్వర్యంలో అంబేద్కర్ యూనివర్సిటీ వారి నిర్వహణలో పెద్ద ఎత్తున విద్యా బోధనకు గల అవకాశాలపై చర్చించారు. త్వరలోనే సమగ్ర ప్రణాళిక రూపొందించి, అంబేద్కర్ యూనివర్సిటీతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు వారు తెలిపారు.ఈ క్రమంలో ఘంటా చక్రపాణి మాట్లాడుతూ సింగరేణి సంస్థ అనేక కార్మిక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ మంచి పేరు సాధించిందని కార్మికులు, సమీప గ్రామాల ప్రజల విద్యాభివృద్ధికి తోడ్పడితే అది అన్నిటికన్నా పెద్ద సంక్షేమ కార్యక్రమం అవుతుందన్నారు. సింగరేణి వ్యాప్తంగా బోధనకు అనుకూలమైన భవనాలను కేటాయిస్తే ఓపెన్ యూనివర్సిటీ ద్వారా స్టడీ సెంటర్లను ఏర్పాటు చేయడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు.ప్రాజెక్టు ప్రభావిత, నిర్వాసిత ప్రజలకు ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ వంటి కోర్సులు చదివేందుకు సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఆర్థిక సహాయం అందించవచ్చన్నారు.సింగరేణి ఛైర్మన్,ఎండీ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల్లో కొందరు ఉన్నత విద్యార్హతలు కలిగి ఉన్నప్పటికీ, ఎక్కువమంది హైస్కూల్, ఇంటర్మీడియట్ వరకు చదివి ఉన్నారని, పై చదువులు చదవాలన్న ఆసక్తి ఉన్నప్పటికీ అవకాశాలు లేక బాధ పడుతున్నారని, అటువంటి వారి కోసం అంబేద్కర్ యూనివర్సిటీ ద్వారా సింగరేణి వ్యాప్తంగా స్టడీ సెంటర్లను ఏర్పాటు చేసి పై చదువులకు అవకాశం కల్పించాలనే ఉద్దేశం సింగరేణి సంస్థకు ఉందనిపేర్కొన్నారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం వివిధ హోదాల్లో పనిచేస్తున్న అధికారులు చాలా మంది ఓపెన్ యూనివర్సిటీ ద్వారా పట్టాలను సాధించారని తెలిపారు. తొలిసారిగా సింగరేణి సంస్థను సందర్శించిన వైస్ ఛాన్సలర్ ఘంటా చక్రపాణిని ఛైర్మన్, అధికారులు ఘనంగా సన్మానించారు. ఓపెన్ యూనివర్సిటీ నుండి రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్.విజయ కృష్ణ రెడ్డి, డైరెక్టర్ (అకాడెమిక్) ప్రొఫెసర్ పుష్ప ఘంటా చక్రపాణి, డైరెక్టర్ (యూ జీ సీ–డీ ఈ బీ ఎఫైర్స్) ప్రొఫెసర్ పల్లవి కబ్డే, పీ ఆర్ ఓ డాక్టర్ వేణుగోపాల్, సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, జీఎం (హెచ్‌ఆర్‌డి) రఘుపతి, జీఎం (మార్కెటింగ్) ఎన్.వి రాజశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము





**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి శుక్రవారం పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించబడినది. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించారు. అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### దేవస్థానంలో ప్లాస్టిక్ నిషేధంపై షాపుల వారికి నోటీసులు

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో షాపులలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశముల మేరకు దేవస్థానమునకు సంబంధించిన షాపుల వారికి నోటీసులు ఇవ్వడం జరిగినది. ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయవలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలక కూల్చివేత



సూర్య ప్రతినిధి ఖమ్మం

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మితమవుతున్న అనధికార కట్టడాలను తొలగించే కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం బురాన్పురం రోడ్ నెంబర్ 7లో ఉన్న అనధికారికంగా నిర్మిస్తున్న కట్టడాన్ని మున్సిపల్ అధికారులు తొలగించారు. మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనల మేరకు, పట్టణ నిర్మాణ నియమావళిని పాటిస్తూ, నగర అభివృద్ధి, ప్రజల భద్రత మరియు శుభ్రత పరిరక్షణ దృష్ట్యా తీసుకున్నది. ఇటీవల నగరంలో అనధికార కట్టడాల కోసం ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసి, నిబంధనలకు విరుద్ధంగా ఉండే నిర్మాణాలను గుర్తించి, వాటిపై తక్షణ చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేయునది ఏమనగా నిబంధనలకు అనుగుణంగా మాత్రమే భవన నిర్మాణాలు చేపట్టాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. ప్రజల సహకారంతోనే ఖమ్మం నగరాన్ని శుభ్రమైన, అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దగలమని వారు పేర్కొన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, నిరంతరం పట్టణాభివృద్ధి మరియు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేస్తూ, నిబంధనలు అతిక్రమించే వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వదని స్పష్టం చేసింది.

## మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

### -బూటకపు ఎన్ కౌంటర్లో మృతిచెందిన వారికి సిపిఐ నివాళి

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ :



మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని మధ్య భారతంలో ఆదివాసీలపై జరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధాన్ని ఆపాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. ఆదివాసీల అంతం కోసం దండకారుణ్యంలో -నెలకొన్న ప్రకృతి సంపదను కాజేసేందుకే మావోయిస్టుల మాటున ఆదివాసీలను తరిమివేస్తున్నారని ఆయన ఆరోపించారు. శుక్రవారం సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కర్రెగుట్ట అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దండి సురేష్ -మాట్లాడుతూ మధ్య భారతంలో మావోయిస్టు కార్యకలాపాల కారణంగా అపారమైన ఖనిజ సంపద రక్షించబడిందని ఇప్పుడు ఆ సంపదను దోచుకునేందుకే ఆపరేషన్ కగార్ ప్రారంభమైందన్నారు. విదేశాలతోనూ, ఉత్తర భారతంలోని అనేక మిలిటెంట్ గ్రూపులతో శాంతి చర్చలు జరిపిన కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపేందుకు ఎందుకు స్పందించడం లేదని సురేష్ ప్రశ్నించారు. ఇటీవల కాలంలో ఆపరేషన్ కగార్ పేరుతో జరిగిన బూటకపు ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ -జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు -శింగు నర్సింహారావు, బిజి క్లెమెంట్, పోటు కళావతి, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, -మిడికంటి వెంకటరెడ్డి, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శులు ఇటికాల రామకృష్ణ, నానబాల రామకృష్ణ, సిపిఐ జిల్లా సమితి -సభ్యులు తాటి నిర్మల, యానాలి సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ, నూనె శశిధర్, జ్వాలా నర్సింహారావు, నంబూరు శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం ముందస్తు చర్యలపై కమిషనర్ సమీక్ష

సూర్య ప్రతినిధి ఖమ్మం

ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక అగస్త్య ఇంజినీరింగ్ అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని, గత ఏడాది వరదల అనుభవాన్ని పరిశీలిస్తూ ఈసారి ముందుగానే సమగ్ర ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

గతంలో వరద ప్రభావితమైన డివిజన్లలో నీళ్లు వచ్చిన ఇల్లు తదితర వివరాలపై సమీక్ష జరిపి, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఇన్‌చార్జి అధికారులను నియమించారు. ప్రతి డివిజన్‌కు వార్డు ఆఫీసర్, సానిటరీ సూపర్వైజర్‌తో కలిపి బృందాలు ఇంజనీరింగ్ అధికారులు కలిసి బృందాలుగా ఏర్పడి పనిచేయాలని అన్నారు. అలాగే, వరద సమయంలో ప్రజలకు తాత్కాలిక ఆశ్రయం కల్పించేందుకు అవసరమైన అన్ని వసతులతో కూడిన రిహాబిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కేంద్రాల్లో మంచినీటి సరఫరా, విద్యుత్, లైట్లు, ఫ్యాన్లు, కూలర్లు, ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి డివిజన్‌లో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి, కార్పొరేటర్లు, యువతను వాలంటీర్లుగా చేర్చి ప్రజలకు తక్షణ సమాచారాన్ని చేరవేయనున్నట్లు చెప్పారు. ప్రజలు రిహాబిలిటేషన్ సెంటర్లకు చేరుకున్న వెంటనే నివాసం, ఆహారం, వైద్య సహాయం వంటి



సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక సానిటరీ సూపర్వైజర్లను నియమించి, మొత్తం వ్యవస్థను ఇన్‌చార్జ్ ఆఫీసర్ వార్డు ఆఫీసర్ పర్యవేక్షిస్తారని తెలిపారు. అంతేకాక, అత్యవసర సమయాల్లో ప్రజల పర్యవేక్షణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, ప్రతి కాల్‌కు స్పందించేలా ఏర్పాట్లు చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. గత సంవత్సరం అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని వరద ప్రవాహానికి గురయ్యే డివిజన్లో కాలువలు అన్ని శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని వర్షం వచ్చిన నీరు ఎమ్మటే వెళ్లిపోయాలా కాలువలు శుభ్రంగా ఉంచాలని అన్నారు.

## ఎన్ కౌంటర్లపై సిట్టింగ్ జడ్జీతో న్యాయవిచారణ జరిపించాలి..ఎస్కే ఖాసీం

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..



ఆపరేషన్ కగారును ఉపసంహరించుకోవాలి. అనారోగ్యంతో ఉన్న సిపిఐ మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావును ఎన్కౌంటర్ పేరుతో కాల్చి చంపడాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ నాయకులు ఎస్కె ఖాసీం డిమాండ్ చేసారు. భూమి, శ్రమదోపిడీ ఉన్నంతకాలం కమ్యూనిజం. నక్సలిజం ఉంటదని ప్రజలను అన్ని విధాల ంగా మోసం చేస్తున్న కార్పొరేట్ పెద్దలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వాలను ఎదురిస్తే నక్సల్స్ ముద్రవేసి ఎన్కౌంటర్ పేరుతో చంపడ దారుణమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. అమాయకులపై జరుగుతున్నహత్యలపై న్యాయవ్యవస్థ కలగజేసుకోకపోతే బాధితులకు ఎలా న్యాయం జరుగుతుందన్నారు. ఎన్కౌంటర్లు కారణం ఈ దేశంలో ఉన్న పెద్ద కార్పొరేటర్ సంస్థలు విదేశీ సామ్రాజ్యవాదులకు మన దేశంలో ఉన్న అడవి గుట్టల్లో ఉన్న ఖనిజ సంపాదన కట్టబెట్టడాని కె ఈ అడివిల నుంచి ఆదివాసి బిడ్డలను వాళ్లకు అండగా ఉన్న మావోయిస్టు పార్టీ నాయకులను అడవుల నుంచి ఖాళీ చేయాలని కాల్చి చంపడం లక్ష్యంగా కేంద్రబిజెపి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకు%శీ%దని కేశవరావు తో పాటు మరొక 26 మంది త మా నాయకులను నిర్ధాక్షణంగా పట్టుకొని కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ కౌంటర్ తర్వాత దేశ హెూం మంత్రి అమిత్ షా సంబరాలు చేసుకున్నారని నక్సలిజం నిర్మూలల్లో ఇది ఒక మైలురాయని అనడం అమీషా ఎంత క్రూరుడో అర్థమయిందని దేశంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాట పటిమ నిల్పిందని భూమికోసం జరిగిన నక్సల్బరి పోరాటం తరవాత ఇందిరాగాంధీ 1975లో ఎమర్జెన్సీ వారికి అనేక అణిచివేతల్ని కాల్చివేతలని అన్నిటిని విప్లవకార్లు ఎదిరించి పోరాడారని ప్రజల కోసం తమ ప్రాణాల్ని తృణప్రాయంగా ఇచ్చారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలవి ఈ పిట్ట బెదిరింపులకి భయపడరని పేర్కొన్నారు. 2024 నుంచి 2025ఇప్పుడు వరకు మోడీ ప్రభుత్వం సుమారు18 మంది కేంద్ర కమిటీ సభ్యులను పొట్టన పెట్టుకుందని 600 మంది మావోయిస్టు పార్టీ నాయకులను. ఆదివాసి గిరిజనులను పట్టుకొని కాల్చి చంపారనిఎన్కౌంటర్లు జరిగినప్పుడల్లా బిజెపి ప్రభుత్వం సంబరాలు జరుపుకుంటున్నరని శాంతియుత మార్గంలో సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చని ప్రభుత్వం ఇకనైనా ఎన్కౌంటర్ విధానం విరమించాలని కోరారు.

---

## అభివృద్ధి పనుల భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి....

### - ఆర్ అండ్ ఆర్ కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి

### -భూ నిర్వాసితులతో చర్చలు జరిపి సానుకూలంగా భూ సేకరణ జరిగేలా చూడాలి

### -పెండింగ్ భూ సేకరణపై సంబంధిత అధికారులతో కలెక్టరేట్ లో సమీక్షించిన ఆర్ అండ్ ఆర్ కమీషనర్

ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆర్ అండ్ ఆర్ కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో ఆర్ అండ్ ఆర్ కమీషనర్ వినయ్ కృష్ణారెడ్డి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి పెండింగ్ భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ ఆర్ కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ మున్నేరు నదిపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్, సీతారామ ఎత్తి పోతల పథకం, జాతీయ రహదారుల నిర్మాణం వంటి వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రైతులు, భూ నిర్వాసితులతో నేరుగా చర్చిస్తూ ఎటువంటి ఆందోళనలు జరగకుండా సానుకూల వాతావరణంలో భూసేకరణ ప్రక్రియ జరిగేలా చూడాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా యాతాలకుంట టన్నెల్, పాలేరు రిజర్వాయర్ లింక్, డిస్ట్రిబ్యూషన్ కేనాల్స్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ చేపట్టేందుకు పకడ్బందీ కార్యాచరణ తయారు



చేసుకోవాలని అన్నారు. రైతులకు పరిహారం అందించే అంశంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, చట్ట ప్రకారం సంపూర్ణ పరిహారం రైతులకు అందేలా అధికారులు పనిచేయాలని, భూ సేకరణ అంశంలో మానవీయ కోణంలో అధికారులు వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు జి. నర్సింహారావు, ఎల్. రాజేందర్ గౌడ్, ఇరిగేషన్ అధికారులు, కలెక్టరేట్ భూ సేకరణ విభాగ అధికారులు, పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...

**-కొండాయిగూడెం సొసైటీలో సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం**

**-ముచ్చర్ల ఎక్స్ రోడ్లో టీ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం**







**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

రైతుల సంక్షేమం కోసం నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాయిగూడెం సొసైటీలో రైతులకు వరి, జీలుగు విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సూచనలు పాటించాలని కోరారు. రైతులు ప్రతి ఏడాది పంట మార్పిడి విధానం పాటిస్తే అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు. విత్తనాలను వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు ఎంపీక చేసుకోవాలని సూచించారు. అంతకు ముందు ముచ్చర్ల క్రాస్ రోడ్ లో ఐకెపి ఆధ్వర్యంలో డ్వాక్రా గ్రూపు ద్వారా మహిళ సంఘం సభ్యురాలు దారావత్ మహబూబి ఏర్పాటుచేసిన టీ స్టాల్ ప్రారంభించారు. అనంతరం పండితాపురం గ్రామంలో మోదుగు ఆనందరావు-రమణల కుమారుడు ప్రేమ్ కుమార్ -జ్యోతి వివాహ వేడుకల్లో పాల్గొని దంపతులను ఆశీర్వదించారు.కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన బావ్ సింగ్,-మల్లేశ్వరి కుమార్తెలు సాహితి, దీక్షిత ల చెవులు కుట్టడం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, పిఏసిఎస్ కొండాయిగూడెం, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు డి హనుమంతరావు పుచ్చకాయల వీరభద్రం, తాహసిల్దార్ సుధాకర్ ఎంపీడీవో రవీందర్, ఏపిఎం శ్యామ్, ఎస్సై సాయికుమార్, ఏవో తారా దేవి, సొసైటీ సీఈఓ ముత్తయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, షేక్ పత్తే హమ్మద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భానోత్ నరసింహ నాయక్,దేవండ్ల రామకృష్ణ, మాజీ ఎంపీపీ సరి రాం నాయక్, చల్లా మల్లయ్య, పి ప్రసాద్, బి నాగేంద్రబాబు, జక్కంపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

---

# పేద ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం- ఎమ్మెల్యే మట్ట

**- పేద వాడి సొంతింటి కల నెరవేరింది.**

**- పాల్గొన్న ఎమ్ పి రామసాయం,ఎమ్మెల్యే మట్ట రాగమయి, డాక్టర్ దయానంద్ విజయ్ కుమార్.**







**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల ప్రభుత్వం అని,ఇల్లు లేని పేదవాడు ఇప్పుడిప్పుడే అని ఎదురుచూసిన వేళ రానే వచ్చింది అని ఇందిరమ్మ రాజ్యం వచ్చింది అని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు.సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను 581 మంది లబ్ధిదారులకు శుక్రవారం దేవి ఫంక్షన్ హాల్ లో పంపిణీ చేశారు. పేదవాడి సొంతింటి కల నెరవేరడం తో లబ్ధిదారుల ముఖాల్లోని ఆనందం సంతోషం చూస్తుంటే కడుపు నిండా మంచి భోజనం చేసినట్లు కడుపు నిండి పోయిందని గత పది సంవత్సరాలుగా సొంత ఇల్లు లేక నిరాశ నిస్ప్రోలతో ఇల్లు కట్టుకోగలమా అని నిరాశతో మునిగిపోయిన వేళ కాంగ్రెస్ ప్రభుత్వం సొంత ఇంటి కలను నెరవేర్చి నిజమైన ఇందిరమ్మ రాజ్యంమని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరూపించిందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పట్టుమని సంవత్సరానికి 10 ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక టిఆర్ఎస్, బిజెపి పార్టీలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి పేదవాడికి సొంతింటి కల ఇందిరమ్మ రాజ్యంలోనే నేరవేరుతుందని అన్నారు. గత పదేళ్ళల్లో బిఆరెస్ ప్రభుత్వం ఇళ్ళు ఇవ్వకుండా కాలం వెల్లబుచ్చిందని నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు నాసిరకంగా ఉన్నాయని పట్టుకుంటే గోడ పెచ్చులు ఊడిపోయ్యే పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఇస్తూంటే ప్రతి పక్షాలు మాత్రం అబ్బద్దాలు అడుతున్నారని కాంగ్రెస్ వాళ్ళకే ఇస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న నాలుగు సంవత్సరాలలో 15 వేల నుండి 20 ఏరా ఇల్లు వస్తాయి అని ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరుతుందని ఆమె హామీ ఇచ్చారు. ముగ్గురు మంత్రుల సహకారంతో అభివృద్ధి పరుగులు తీస్తుందని అన్నారు.ప్రతి పక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలు తిప్పికొట్టి ప్రతి పక్షాలకు బుద్ది వచ్చేలా రానున్న రోజుల్లో సంపూర్ణ మద్దతుతో అభివృద్ధి చేస్తానని రానున్న స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని కొరారు. రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అత్యధికంగా 700 కోట్ల రూపాయల నిధులుతో తీసుకొచ్చామని 15 నెలల కాలంలోని పూర్తిస్థాయి అభివృద్ధి చేసి చూపించామని అన్నారు. ఈ కార్యక్రమంలోఖమ్మం జిల్లా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, కల్లూరు ఏ ఎమ్ సీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పంచాయతీ సెక్రెటరీ, ప్రభుత్వ అధికారులు, సిపిఐ పార్టీ దండు ఆదినారాయణ,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సుజాల రాణి తోట, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణయ్య,ఉడతనేని అప్పారావు, దొడ్డా శ్రీను, ఇమ్మనేని ప్రసాద్ రావు, ముత్తా రెడ్డి,సుబ్బారెడ్డి, కమల్ పాషా, నరకుల్ల అప్పారావు, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు మరియు సత్తుపల్లి పట్టణం లో అన్ని వార్డుల మరియు సత్తుపల్లి మండలం లోని అన్ని పంచాయతీల ఇందిరమ్మ కమిటీలు, సత్తుపల్లి మండలం, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పాల్గొన్నారు..

# మైనర్ల చేతికి మొబైల్స్ , బైకులు ఇవ్వద్దు

**- నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడపొద్దు,**

**-ఎస్సై రామారావు**



**వైరా టౌన్(సూర్య న్యూస్):-మే 23**

తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు మొబైల్స్ ఇవ్వద్దని వైరా ఎస్సై పి రామారావు అన్నారు, ఈ సందర్భంగా పి రామారావు మాట్లాడుతూ వాహనాలను తోలేటప్పుడు ఆ వాహనాలకు నెంబర్ ప్లేట్స్ లేకుండా తోలవద్దని నెంబర్ ప్లేట్స్ లేకుండా రోడ్లపై వాహనాలు కనిపిస్తే కేసులు నమోదు చేస్తాం, ద్విచక్ర వాహనాలతో పెద్దపెద్ద సై లెన్ సర్ సౌండ్ చేస్తూ నడపవద్దని అలా నడిపే వాహనాలు సీట్ చేయడం జరుగుతుందని తెలిపారు, ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలి మైనార్టీ తీరని పిల్లలకు ద్విచక్ర వాహనాలను ఇవ్వవద్దని, అదేవిధంగా పిల్లలకు సెల్ ఫోన్లు ఇచ్చి వారి భవిష్యత్తును పాడుచేయొద్దని సూచించారు. రోడ్లపై సైలెన్సర్ శబ్దాలు చేసుకుంటూ అతివేగంగా వాహనాలు నడుపుతున్నారని అలా అతివేగంగా వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణం అవుతాయని తెలిపారు, ముఖ్యంగా యువత మద్యం మత్తులో వాహనాలు నడపద్దని ఆయన సూచించారు.

# నాయి బ్రాహ్మణులకు గుర్తింపు కార్డుల పంపిణీ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

గుర్తింపు కార్డు వ్యక్తి వ్యక్తిత్వాన్ని, గుర్తింపు ను నిలబెడుతుందని నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడు యలమందల జగదీష్ అన్నారు. ఖమ్మం నగరంలోని బుర్హాన్ పురం నాయి బ్రాహ్మణ కాలనీలో గల సంఘ కార్యాలయంలో సంఘ సభ్యుల సమక్షంలో హాజరైన ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డును అందజేశారు.నగరంలో వివిధ హెయిర్ సెలూన్ లలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు గుర్తింపు కార్డులను అందించటం వల్ల సంఘ సభ్యుడి వ్యక్తిత్వాన్ని గౌరవాన్ని పెంపొంచింపజేస్తుందని అన్నారు.సమాజంలో తనకంటూ ఓ గుర్తింపు ఉంటుందని తెలిపారు.ఇప్పటివరకు ఎక్కడా లేని విధంగా సంఘ సభ్యులకు గుర్తింపు కార్డులను ఇవ్వడంతో భవిష్యత్ లో నాయీ బ్రాహ్మణులకు అందాల్సిన సంక్షేమ ఫలాలు అందించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు.సంఘ సంక్షేమమే ద్యేయంగా పనిచేస్తున్నామని,మన ఉపాధి కోల్పోయేలా చేసి,నాయీబ్రాహ్మణుల జీవితాల్లో చీకట్లు నింపుతున్న కార్పొరేట్ హెయిర్ సెలూన్ లకు అడ్డుకట్ట వేసేంత వరకు వివిధ రాజకీయ,సామాజిక సంఘాల మద్దతు కూడగట్టుకొని ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గిరిప్రసాద్ వర్ధంతి సభను జయప్రదం చేయండి




**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్:**

భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు. సాయుధ తెలంగాణ పోరాట యోధుడు నల్లమల గిరిప్రసాద్ వర్ధంతి సభ ఈనెల 24న శనివారం సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మం రిక్కా బజార్ హైస్కూల్లో జరుగుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటనలో తెలిపారు. 29వ వర్ధంతి సందర్భంగా జరుగుతున్న ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి డాఎం కె. నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా తదితరులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. పాత బస్టాండ్ సమీపంలో గల గిరిప్రసాద్ విగ్రహాన్ని ముస్తాబు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని సురేష్ కోరారు. ఇదిలా ఉండగా పాత బస్టాండ్ వద్ద గల గిరిప్రసాద్ కాంస్య విగ్రహా సుందరీకరణ పనులను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, కార్పొరేటర్ బిజి క్లెమెంట్ తదితరులు పరిశీలించారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించడమే లక్ష్యం..

**-ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి**

**-ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో -లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత**

**సత్తుపల్లి/వేంసూరు: సూర్య (మేజర్ న్యూస్)**

అర్హులైన పేద వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి శుక్రవారం సత్తుపల్లి లోని రాణి ఫంక్షన్ హాల్ లో, వేంసూరు లోని ఉన్నత పాఠశాలలో ఆవరణలో.. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. సత్తుపల్లి పట్టణం లో 369 మందికి మరియు సత్తుపల్లి మండలం లోని అన్ని గ్రామాల వారీగా మొత్తం 581 మందికి, వేంసూరు మండలంలో 618 మందికి పేద కుటుంబ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేశారు.





ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ..గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోలేదని అన్నారు. పదేళ్ళ పదవీకాలంలో కాలయాపన చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చాక.. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపును పేదలు ఒక పండుగలా చేసుకోగలుగుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులకు గుర్తింపు కార్డుల పంపిణీ

**గుర్తింపు కార్డు వ్యక్తి యొక్క వ్యక్తిత్వాన్ని,గుర్తింపు ను నిలబెడుతుందని నాయి బ్రాహ్మణ**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

సంఘం నగర అధ్యక్షుడు యలమందల జగదీష్ అన్నారు. ఖమ్మం నగర లోని బుర్హాన్ పురం నాయి బ్రాహ్మణ కాలనీలో గల సంఘ కార్యాలయంలో సంఘ సభ్యుల సమక్షంలో హాజరైన ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డును అందజేశారు.నగరంలో వివిధ హెయిర్ సెలూన్ లలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు గుర్తింపు కార్డులను అందించటం వల్ల సంఘ సభ్యుడియొక్క వ్యక్తిత్వాన్ని మరియు గౌరవాన్ని పెంపొంచింపజేస్తుందని అన్నారు.సమాజంలో తనక ఒటూ ఓ గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఇప్పటివరకు ఎక్కడా లేని విధంగా సంఘ సభ్యులకు గుర్తింపు కార్డులను ఇవ్వడంతో భవిష్యత్ లో నాయీ బ్రాహ్మ ణులకు అందాల్సిన సంక్షేమ ఫలాలు అందించేందుకు ఉప యోగప డుతుందని అన్నారు.సంఘ సంక్షేమమే ద్యేయంగా పనిచేస్తు న్నామని,మన ఉపాధి కోల్పోయేలా చేసి,



నాయీ బ్రాహ్మణుల జీవితాల్లో చీకట్లు నింపుతున్న కార్పొరేట్ హెయిర్ సెలూన్ లకు అడ్డుకట్ట వేసేంత వరకు వివిధ రాజకీయ,సామాజిక సంఘాల మద్దతు కూడగట్టుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఖమ్మం టౌన్ సిపిఎం సీనియర్ నాయకుడు చిలకమర్రి పుల్లారావు మృతికి సిపిఎం జిల్లా కమిటి సంతాపం

**-నివాళులర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, సిపిఎం జిల్లా నాయకులు వై విక్రం, ఎర్ర శ్రీనివాస్, ఎంఏ జబ్బార్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సిపిఎం ఖమ్మం టౌన్ సీనియర్ నాయకులు చిలకమర్రి పుల్లారావు గారు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు (శుక్రవారం) మధ్యాహ్నం స్థానిక వన్ టౌన్ 25 డివిజన్ కుమ్మరి బజార్ ప్రాంతంలోని తన స్వగృహంలో మరణిం చారు. మరణవార్త తెలిసిన వెంటనే పుల్లారావు స్వగృహానికి వెళ్ళి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నున్నా నాగేశ్వరరావు నివాళులర్పించారు. ఆయన మృతికి సిపిఎం జిల్లా కమిటి సంతాపం, కుటుంబానికి సానుభూతి తెలియజేసినట్లు పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. పుల్లారావు ఆకస్మిక మృతికి సిపిఎం పార్టీ శ్రేణులు, ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురి కావడం జరిగినది. పుల్లారావు మృతి తెలిసిన వెంటనే సిపిఎం పార్టీ శ్రేణులు సందర్శించి నివాళులర్పించడం జరిగినది. పుల్లారావు ఖమ్మం నగరంలో డివైఎఫ్ఐ ఉద్యమంలో పనిచేశారని, విద్యార్థి యువజన రంగంలో పార్టీ పిలుపులో భాగమై చురుకైన పాత్ర పోషించారని, స్థానిక ప్రజలతో అనేక సమస్యలపై కృషి చేశారని గుర్తు చేశారు.పుల్లారావు మరణం పార్టీకి, ముఖ్యంగా 1టౌన్ ప్రాంతానికి తీరని







లోటని, పుల్లారావు ఆశయాల కోసం అందరూ కృషి చేయాలని కోరారు.ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, జిల్లా కమిటి సభ్యులు ఎం.ఎ.జబ్బార్, ఖమ్మం 1 టౌన్ కార్యదర్శి నాగుల్‌మీరా, సిపిఎం సీనియర్ నాయకులు వంజాగు లక్ష్మీనారాయణ, ఎంఏ ఖయ్యూం, 25 డివిజన్ శాఖ సిపిఎం ప్రధాన బాధ్యులు నాగిశెట్టి యాదగిరి, సిపిఎం పార్టీ 1టౌన్ నాయకులు ఎస్.కె.బేగం, అజిత, ఫరీదా,గట్టు రమాదేవి, కూరపాటి శ్రీనివాస్, రావులపాటి నాగరాజు, సిపిఎం పార్టీ వన్ టౌన్ మండల కమిటీ సభ్యులు, దాసరి నాగేశ్వరావు, పుట్టా రవి, సత్తార్, చిన్న, రాము, భాస్కరు, కృష్ణారావు, తదితరులు నివాళులర్పించారు.

## పేదల కోసం పనిచేసిన వారు మదిలో వుంటారు...భూక్యా

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



పేదల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన వారు చనిపోయిన ప్రజల మదిలో ఎప్పుడు వుంటారని సిపిఎం పార్టీ వైరా నియోజక వర్గ ఇన్చార్జి భూక్యా వీరభద్ర%శీ% నాయక్ అన్నార .మండలంలోని తనికెళ్ళ గ్రామానికి చెందిన పార్టీ నాయకులు పెదమాల్ల అప్పారావు25వ వర్థంతి,యాస లక్ష్మీనరసయ 5వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నాయకులు బొంతు రాంబాబు,కొప్పుల కృష్ణయ్య,తాళ్ళపల్లి కృష్ణ హాజరై ముందుగా వారి చిత్రపటాలకు,స్తుపాల లకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన మహానుభావుల ఆశయాల సాధన కోసం పనిచేయాలనీ కార్యకర్తలను కోరారు.ఈ వర్ధంతి కార్యక్రమానికి చల్ల నార్యన, చింతనిప్పు సూర్యం,జొనెబోయిన నరసింహారావు,యాస వేంకటేశ్వర్లు,తిలక్,అన్నరపు వేంకటేశ్వర్లు,పద్మిని తిలకం,ప్రభాకర్ రావు,రామారావు,పాపిట్ల ప్రసాద్ పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:-**



మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు శుక్రవారం పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటిగా గుంటుపల్లి గోపవరం గ్రామానికి చెందిన వేల్పుల నాగరత్నం శ్రీనివాసరావు కుమారుడు సుధీర్ వివాహంకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం మీనవోలు గ్రామం లో నంద్రు పుల్లయ్య కుమార్తె రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యన్నం. శ్రీనివాసరెడ్డి, మాజి జెడ్పిటిసి శీలం కవిత, సొసైటీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మాజీ సర్పంచ్ కోటా శ్రీనివాసరావు, మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, కుడుముల మల్లికార్జున్ రెడ్డి, సంక్రాంతి కృష్ణారావు,మాజీ ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ కె అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో 25న గాన మాధురి

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ఎస్ కె అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఈ నెల 25న భక్త రామదాసు కళా క్షేత్రంలో తెలుగు , హిందీ మధుర గీతాల సినీ సంగీత గాన మాధురి ని నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు ఎస్ కె అంజాద్ పాషా తెలిపారు . ఈ కార్యక్రమానికి సాయి శ్రీ డెవలపర్స్ కన్స్ట్రక్షన్ బాద్యులు కమర్తపు శ్రీధర్ , ప్రముఖ న్యాయవాది జాబిశెట్టి పాపారావు , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారుపల్లి సురేష్ , కాంట్రాక్టర్ తిరుమల రావు లు ముఖ్య అతిధులుగా హాజరువుతున్నట్లు చెప్పారు . ఈ కార్యక్రమం లో మంగళగిరి సిద్ధ వైద్యులు , గ్రాండ్ మాస్టర్ రెడ్ బెల్ట్ జి.వెంకట నరసయ్య ను తమ సంస్థ తరపున సన్మానిస్తున్నట్లు పేర్కొన్నారు . జీ.రవీందర్ వ్యాఖ్యతగా వ్యవహరించే ఈ కార్యక్రమం లో గాయని గాయకులు అంజాద్ పాషా , జనార్దన్ రావు , జాఫర్ , గణపతి రాజు , ప్రకాష్ , మాలతీ నాయుడు , కీర్తన , ఝాన్సీ తదితరులు తమ గానమాధురి తో అలరిస్తారని అన్నారు .